జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



కావలెను

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్టీ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.



సంపుటి 15 సంచిక 287 విశాఖపట్నం | బుధవారం 14 జూన్2023 | 8 పేజీలు | వెల : 5.00


## సూరీడు జర కనికరించవా..?

**ఏపీలో మాడు పగిలే ఎండలు.. 45 డిగ్రీలకు పైగానే..**



అమరావతి: ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భానుడి భగభగలు కొనసాగుతున్నాయి. నైరుతి రుతుపవనాలు ప్రవేశించినప్పటికీ.. రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతున్నాయి. కొన్ని చోట్ల వర్షాలు కురుస్తున్నప్పటికీ.. మరికొన్ని చోట్ల ఎండలు మాత్రం తగ్గేదేలే అంటూ మాడు పగలగొడుతున్నాయి. ఈ క్రమంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ కీలక ప్రకటన విడుదల చేసింది. రాష్ట్రంలో మరో నాలుగు రోజుల పాటు వడగాల్పులు ప్రభావం చూపనున్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి డా.బిఆర్ అంబేద్కర్ మంగళవారం తెలిపారు. రేపు 188 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, 195 మండలాల్లో వడగాల్పులు, ఎల్లుండి 23 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, 248 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని తెలిపారు. మంగళవారం ఏపీలో 40 డిగ్రీలపైనే ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరంలో 45డిగ్రీలు, ప్రకాశం జిల్లా జువ్విగుంటలో 44.9డిగ్రీలు, కాకినాడ జిల్లా సీతంపేటలో 44.7డిగ్రీలు, పల్నాడు జిల్లా రవిపాడులో 44.3డిగ్రీలు అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వెల్లడించారు. బాపట్ల-43, ఒంగోలు-43, నందిగామ-42, మచిలీపట్నం-42, కాకినాడ-42, అమరావతి-42, గన్నవరం-42, నెల్లూరు-42, నంద్యాల-41, తిరుపతి-41, నర్సాపురం-41, కడప-41, కర్నూలు-39, అనంతపురం-39 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అలాగే 112 మండలాల్లో తీవ్రవడగాల్పులు, 220 మండలాల్లో వడగాల్పులు వీచాయన్నారు. ఎండ తీవ్రతకు జనం ఇళ్ల నుంచి బయటికిరావడం లేదు. వ్యాపారులు షాపులు కూడా తెరవడం లేదు.

## ఉద్యోగులు బాగుండాలి..

# చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం: జగన్



అంతరాత్మ ప్రతినిధి,అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో ఉద్యోగ సంఘాలు భేటీ అయ్యాయి. తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో పలు విభాగాలకు చెందిన ఉద్యోగ సంఘాలు సీఎం జగన్‌తో సమావేశమయ్యారు..ఉద్యోగులకు సంబంధించిన అంశాల్లో కేబినెట్ నిర్ణయాలు, జీపీఎస్‌పై ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఉద్యోగులు సంతోషంగా ఉంటేనే డెలివరీ మెకానిజం బాగుంటుందని, ప్రజలు సంతోషంగా ఉంటారని పేర్కొన్నారు. ఉద్యోగుల్ని సంతోషంగా ఉంచడానికి ప్రతి కార్యక్రమం మనసా, వాచా కర్మేణా చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నామని తెలిపారు..తన మనసు ఎప్పుడూ ఉద్యోగులకు మంచి చేయడం కోసమే ఉంటుందని.. రాజకీయ కారణాలతో ఎవరైనా ఏదైనా చెప్పినా వాటిని విశ్వసించనవసరం లేదని సూచించారు. ఉద్యోగులు బాగుండాలని చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నామన్నారు. తొలిసారి ప్రభుత్వం సమస్యలను సమస్యలుగా వదిలేయకుండా.. ప్రతి సమస్యకూ ఒక పరిష్కారం చూపించాలని ప్రయత్నిస్తున్నామని చెప్పారు. దాని వల్ల ఉద్యోగులకూ, రాష్ట్ర ప్రభుత్వానికీ మంచి జరగాలని ఆలోచన చేశామన్నారు. జీపీఎస్ కోసం రెండు సంవత్సరాలు కసరత్తు చేశామని సీఎం జగన్ వివరించారు.'ఉభయ ప్రయోజకరంగా ఉండే విధంగా జీపీఎస్‌ను రూపొందించాం. 2003లో ప్రభుత్వాలు ఇది అయ్యేపని కాదని చేతులు ఎత్తేశాయి. ఆ పరిస్థితి కూడా రాకూడదు, ఉద్యోగులు రోడ్డుమీదకు రాకూడదనే ఉద్దేశ్యంతో ఎంతో ఆలోచన చేశాం. మీరు ఈ రోజు తీసుకుంటున్న జీతం బేసిక్‌లో కనీసం 50 శాతం పెన్షన్‌గా వచ్చేలా ఏర్పాటు చేశాం. ద్రవ్యోల్బణాన్ని కూడా పరిగణలోకి తీసుకుని డీఆర్‌లు జీపీఎస్‌లో ఇస్తున్నాం. రిటైర్ అయిన ఉద్యోగుల జీవన ప్రమాణాలు స్థిరంగా మెయింటైన్ కావడానికి తగినట్టుగా గ్యారంటీ పెన్షన్ స్కీంను తీసుకువచ్చాం. 1.35 లక్షల మంది సచివాలయ ఉద్యోగులను నియమించాం.

## వివేకా హత్య గురించి జగన్‌కు ముందే తెలుసు: సునీత



దిల్లీ: ప్రజాపాలన ప్రతినిధి: కడప ఎంపీ అవినాష్‌రెడ్డి ముందస్తు బెయిల్ రద్దుపై దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది.. తెలంగాణ హైకోర్టు మంజూరు చేసిన ముందస్తు బెయిల్ ఉత్తర్వులను సవాల్ చేస్తూ మాజీ మంత్రి వివేకా కుమార్తె సునీతా నర్రెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ సందర్భంగా సునీత స్వయంగా వాదనలు వినిపిస్తూ పలు అంశాలను కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సీబీఐ సేకరించిన సాక్ష్యాలు, అనేక అంశాలను హైకోర్టు పరిగణనలోకి తీసుకోలేదన్నారు. ఇదే కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలకు విరుద్ధంగా హైకోర్టు ఆదేశాలు జారీ చేసిందని పేర్కొన్నారు.."సీబీఐ దర్యాప్తునకు అవినాష్‌రెడ్డి ఏమాత్రం సహకరించడం లేదు. ఏప్రిల్ 24 తర్వాత 3 సార్లు నోటీసులిచ్చినా విచారణకు ఆయన హాజరుకాలేదు. అరెస్ట్ నుంచి తప్పించుకునేందుకు తల్లి అనారోగ్యాన్ని సాకుగా చూపారు. అరెస్ట్ చేసేందుకు సీబీఐ అధికారులు వెళ్లినా ఎంపీ మద్దతుదారులు వారిని అడ్డుకున్నారు. సాక్షులను ఎంపీ అదే పనిగా బెదిరిస్తూ.. ఇతర నిందితులతో కలిసి వారిని ప్రభావితం చేస్తున్నారు. అవినాష్‌కు ఏపీ ప్రభుత్వ యంత్రాంగం సహకరిస్తోంది. ఆయనకు అధికార పార్టీలోని కీలక వ్యక్తుల మద్దతు ఉంది. సీబీఐ అధికారులపై అవినాష్ తప్పుడు ఫిర్యాదులు చేశారు.. వారిపై ప్రైవేట్ కేసులు నమోదు చేయించారు. వివేకా హత్య గురించి సీఎం జగన్‌కు ముందే తెలిసింది" అని సునీత కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సునీత వాదనల అనంతరం తదుపరి విచారణను సుప్రీంకోర్టు ఈనెల 19కి వాయిదా వేసింది..

## జెలెన్‌స్కీ సొంత నగరంపై క్షిపణులతో విరుచుకుపడ్డ రష్యా..!



ఉక్రెయిన్ ప్రజాపాలన ప్రతినిధి: అధ్యక్షుడు జెలెన్‌స్కీ సొంత నగరం క్రైవీ రిహ్‌పై రష్యా సోమవారం అర్ధరాత్రి క్షిపణులతో విరుచుకుపడింది..ఈ దాడుల్లో ఓ ఐదంతస్తుల అపార్ట్‌మెంట్ భవనం సహా పలు ఇళ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. శిథిలాల కింద ఎవరైనా చిక్కుకుపోయి ఉండొచ్చని ఆ నగర మేయర్ ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి సంబంధించిన చిత్రాలను డెనిప్రోపెట్రోవ్స్క్ గవర్నర్ షెర్హీలిసాక్ టెలిగ్రామ్‌లో పోస్టు చేశారు. ఇప్పటి వరకు ముగ్గురు చనిపోగా.. దాదాపు 25 మంది గాయపడినట్లు పేర్కొన్నారు. ఇక దాడిలో దెబ్బతిన్న ఐదంతస్తుల భవనం ఇప్పటికీ మంటల్లోనే చిక్కుకొని ఉందన్నారు.మరోవైపు కీవ్‌పై కూడా రష్యా దాడులను కొనసాగించింది. కానీ, ఆ నగరానికి రక్షణగా ఉన్న ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు పలు క్షిపణులను కూల్చివేశాయని కీవ్ ప్రాంత మిలిటరీ రీజియన్ ప్రతినిధులు వెల్లడించారు. మరోవైపు ఉక్రెయిన్ రాజధాని కీవ్ సహా పలు నగరాల్లో నిన్న మొత్తం గగనతల రక్షణ వ్యవస్థ సైరన్ మోగుతూనే ఉంది.మరోవైపు ఖర్కీవ్‌పై డ్రోన్ దాడులు జరిగినట్లు మేయర్ వెల్లడించారు. ప్రధానంగా పౌర నివాసాలపై రష్యా డ్రోన్లు దాడులు చేసినట్లు తెలిపారు. కైవ్‌స్కీ జిల్లాలో ఓ కంపెనీ, సాల్టివిస్కీ జిల్లాలో ఓ గిడ్డంగి దెబ్బతిన్నట్లు పేర్కొన్నారు..

ప్రజలను లక్ష్యంగా చేసుకొని రష్యా దాడులు..

క్రైవీ రిహ్‌పై రష్యా దాడులు చేయడాన్ని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఖండించారు. "రష్యా హంతకులు.. సామాన్య ప్రజలు, వారు నివశించే భవనాలు, పట్టణాలపై యుద్ధం ప్రకటించారు" అన్నారు. రష్యా దాడిలో మృతి చెందిన వారికి సంతాపం.. ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తున్నట్లు వెల్లడించారు. ఈ ఘటనకు కారణమైన క్షిపణులను ప్రయోగించిన వారు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు..

## ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల..



అమరావతి: ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లో ఇంటర్మీడియట్ ఫస్టియర్, సెకండియర్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. తాడేపల్లిలోని ఇంటర్ బోర్డు కార్యదర్శి ఎంవీ శేషగిరిబాబు జూన్ 13న సాయంత్రం ఈ ఫలితాలను విడుదల చేశారు. ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు మే 24 నుండి జూన్ 1 వరకు జరిగిన విషయం తెలిసిందే. ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో 56,767 మంది ఉత్తీర్ణత సాధించారు. అలాగే సెకండ్ ఇయర్‌లో 42,931 మంది ఉత్తీర్ణులయ్యారు. ఫస్ట్ ఇయర్‌లో బాలురు 74 శాతం, బాలికలు 8.56 శాతం, సెకండ్ ఇయర్‌లో బాలురు 81.99 శాతం, బాలికలు 86.46 శాతం ఉత్తీర్ణత సాధించారు. సెకండ్ ఇయర్ సప్లిమెంటరీ ఫలితాల్లో పశ్చిమ గోదావరి జిల్లా 97.32 స్థానంలో మొదటి స్థానంలో ఉండగా.. 75.95 శాతంతో కడప జిల్లా చివరి స్థానంలో ఉంది. అలాగే రీ వెరిఫికేషన్ కోసం జూన్ 23 ఆఖరి తేదిగా అధికారులు ప్రకటించారు.

## దూసుకువస్తున్న బిపోర్ జాయ్ తుఫాన్..



బిపోర్ జాయ్ తుఫాన్ తీవ్రరూపం దాల్చింది. అరేబియా సముద్రంలో చురుగ్గా కదులుతూ దూసుకువస్తోంది.ఈ నెల 15వ మధ్యాహ్నం గుజరాత్‌లోని కచ్ జిల్లా జఖౌవద్ద తీరాన్ని తాకే అవకాశం ఉంది. ఆ సమయంలో బిపోర్ జాయ్ తీవ్ర తుఫాన్‌గా ఉంటుందని.. గంటలకు 150 కి.మీ వేగంలో గాలులు వీస్తాయని భారత వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. బిపోర్ జాయ్ తుఫాన్ ప్రభావంపై ప్రధాని నరేంద్ర మోదీ ఢిల్లీలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గుజరాత్‌లోని కచ్, దేవభూమి ద్వారక, పోర్‌బందర్, జామ్‌నగర్, మోర్బీ, జునాఘర్, రాజ్‌కోట్‌లతోపాటు పలు జిల్లాలపై బిపోర్ జాయ్ తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ఈ ప్రాంతాల్లో అధికారులను భారత వాతావరణ శాఖ (ఐఎండీ) అప్రమత్తం చేసింది. సౌరాష్ట్ర, కచ్ తీరాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మహపాత్ర మాట్లాడుతూ.. బుధవారం ఆరెంజ్ అలర్ట్, జూన్ 15న రెడ్ అలర్ట్ జారీ చేశామని తెలిపారు. ఈ నేపథ్యంలోనే సముంద్ర తీరప్రాంతానికి దగ్గరగా వారిని అధికారులు ఖాళీ చేస్తున్నారు. వారందరనీ సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. చేపల వేటను ఇప్పటికే నిషేధించారు. విపత్తును ఎదుర్కొనేందుకు ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు రెడీ అయ్యాయి..



## ఉద్యోగుల సమస్యలను జగన్ పరిష్కరించారు..

తాడేపల్లి: ప్రజాపాలన ప్రతినిధి: సీఎం వైఎస్ జగన్‌ను ఏపీజేఏసీ అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు , నేతలు కలిశారు. అనంతరం బొప్పరాజు మీడియాతో మాట్లాడారు. "కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించినందుకు సీఎంకు ధన్యవాదాలు తెలిపాం. ఉద్యోగుల ఆర్థిక, ఆర్థికేతర సమస్యలు పరిష్కరించనందుకే ఉద్యమం చేశాం. తాము ప్రభుత్వానికి వ్యతిరేకం కాదని సీఎంకు చెప్పాం. 47అంశాలపై సీఎస్‌కు లేఖ ఇస్తే 36 అంశాల పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. అన్ని అంశాలను కేబినెట్‌లోకి తీసుకు వచ్చి పరిష్కరించినందుకు సీఎంకు ధన్యవాదాలు తెలిపాం." అని వెల్లడించారు.


ఆహ్వానం

మాస్టర్ కీ టీవీ ఛానెల్

MASTER KEY TV

"దేశాభివృద్ధి అంటే అన్ని కులాలు అభివృద్ధి అయినట్లు కాదు"
"కులాలన్ని అభివృద్ధి అయితేనే దేశాభివృద్ధి.."

రెండు తెలుగు రాష్ట్రాలలో ఉన్న టీవీ ఛానెల్స్ ప్రస్తుతం మూడు కులాలకు / మూడు పొలిటికల్ పార్టీలకు మీడియాలుగా విడిపోయాయి.ఆయా కులాలకు / పార్టీలకు అనుకూలమైన వార్తలను ప్రసారం చేస్తున్నాయి.

"మిగిలిన కులాల సమస్యలను పట్టించుకోవడం లేదు"

ప్రతి పౌరుడిని మీడియా ద్వారా ఎంపవర్ చేయడమే మా ధ్యేయం. .

ప్రస్తుతం కేబుల్ టీవీ ఛానెల్ గా ఉన్న మాస్టర్ కీ టీవీ త్వరలోనే శాటిలైట్ ఛానెల్ గా మారనుంది

ఈ ఛానెల్ నిర్మాణం లో మీరు కూడా కనీసం 10,000 రూపాయలు అంతకంటే ఎక్కువ విలువ కలిగిన వాటాలను తీసుకొని మద్దతు దారులుగా చేరవలసిందిగా ఆహ్వానిస్తున్నాను. ఈ వాటాలు 2026 పబ్లిక్ ఇష్యూ తర్వాత ఎక్కువ రేట్లు అయ్యే అవకాశం కలదు.

మన ఛానెల్ ని మనమే నిర్మించుకుందాం..........
పేదల పక్షాన నిలుద్దాం............
రాజ్యాంగాన్ని రక్షించుకుందాం.............
ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం............

డా.కె. శివ భాగ్యారావు, IRS-vrs
చైర్మన్ మాస్టర్ కీ టీవీ ఛానెల్.

For Details Contact :
9154958315, 7660027683

## పట్టణంలో పర్యటించిన మున్సిపల్ కమిషనర్ జయరాం



నందిగామ ప్రజాపాలన ప్రతినిధి: పట్టణ పరిధిలో 02వ వార్డు నందు ది.13-06-2023 వ తేదీన మంగళవారం రోజున మున్సిపల్ కమిషనర్ జయరాం గారు పర్యటించారు. వార్డులో ఇంటింటికీ నిత్యవసర సరుకుల పంపిణీ వాహనం వద్ద పంపిణీ గురించి ప్రజలను వివరములు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ గారు మాట్లాడుతూ MDU ఆపరేటర్లు మరియు వాలంటీర్లు ఇంటింటి రేషన్ డెలివరీ చేసే సమయంలో ప్రజలతో సమన్వయం పరచుకోవాలని తెలిపారు. అంతేకాకుండా తెల్లరేషన్ కార్డుదారుల కుటుంబాలకు 'డోర్ టు డోర్ బియ్యం పంపిణీ' విధానం వాలంటీర్లు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని తెలిపారు. వార్డులోని అక్కడక్కడ మురుగు నీరు నిల్వ ఉండుట వలన దోమల లార్వా వృద్ధికి ఆవాసాలుగా మారి దోమల సమస్య అధికముగా ఉన్నదని స్థానికులు కమిషనర్ గారి దృష్టికి తీసుకురాగా, ఆయా వీధులను పరిశీలించి మురుగు నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో యాంటీ లార్వా ఆపరేషన్ పనులను నిర్వహించి దోమలను లార్వా దశలోనే నిర్మూలించే విధముగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమములో వార్డు కౌన్సిలర్ తానురి రాము మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పిల్లలకు పుస్తకాల పంపిణీ కార్యక్రమం





. చిత్తూరు జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: : నగరి పట్టణంలోని 6వ వార్డ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పిల్లలకు ఏపీఎల్ఎఫ్ యువతులు పుస్తకాలు మరియు పెన్సిల్ పంపిణీ చేశారు. అనంతరం 6వ వార్డు పరిధిలోని అంగన్వాడి కేంద్రంలోని పిల్లలకు తినడానికి ప్లేట్లు మరియు గ్లాసులు అందజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు చదువుకొని పెద్ద స్థాయిలో ఎదగాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో ప్రతాప్ మారన్ లారెన్స్ రాబర్ట్ పాల్గొన్నారు.

## సైకో పోవటానికి డప్పు కోడతాం.. సైకిల్ రావటకి దండోరా వేస్తాం.

**కృష్ణా జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు పెదపూడి ఆనంద్**




ప్రజాపాలన ప్రతినిధి: తెలుగుదేశం పార్టీ అధినేత, జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ముందు జరగబోయే ఎన్నికల్లో ఎస్సీ అసెంబ్లీ స్థానాలలో మాదిగలకి అసెంబ్లీ స్థానాలలో 50%, జీ ఓ నెంబరు:25 అమలు విషయంలో మరియు ఎస్సీ కమిషన్, ఎస్సీ కార్పొరేషన్ విషయాలలో సంబందించి కొన్ని నారా చంద్రబాబు నాయుడు మాదిగలకు పెద్దపీట వేస్తామని ప్రకటించారు. అందుకు కృతజ్ఞతగా ఈసారి తెలుగుదేశంపార్టీ కి మన మాదిగ పెద్దలు మరియు నా దళిత సోదరులు అందరూ ఊరు వాడ కలిసి ప్రచారం చేసి"తెలుగుదేశం పార్టీ" గెలిపించుకొని మన హక్కులు సాదించుకొందాము అని పెదపూడి ఆనంద్ తెలియచేశారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యక్రమంలో లో జరిగిన ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసిన వర్ల రామయ్య కి కింజరపు అచ్చం నాయుడుకి కి,మాణిక్యాలరావు కి,యం యస్ రాజు కి,వర్ల కుమార్ రాజాకి ,వెంకటారాజు కి కృతజ్ఞతలు తెలిపారు .

## ఆపద సమయాల్లో ప్రాణం పోస్తున్న రక్త దాతలు

**స్ఫూర్తిగా నిలుస్తున్న డోన్ యువత**




నంద్యాల జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: ఆపద సమయాల్లో రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలుస్తున్న రక్తదాతలు కనిపించే దేవుళ్ళతో సమానమని స్ఫూర్తి సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు సీసంగుంతల మధు అన్నారు. డోన్ పట్టణానికి చెందిన అనిత అనే నిండు గర్భిణీకి డెలివరీ నిమిత్తం అరుదైన O-ve రక్తం అవసరం కాగా స్పందించిన స్ఫూర్తి సభ్యులు అప్పిరెడ్డి పల్లె రంగనాయకులు తన O-ve రక్తాన్ని రక్తదానం చేయగా, మరో గర్భిణీ స్త్రీ లావణ్య కు అరుదైన B-ve రక్తం అవసరం కాగా SBI ఉద్యోగి, స్ఫూర్తి సభ్యులు ఓబుళాపురం మధు అరుదైన తన B-ve రక్తాన్ని గర్భిణీకి అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. అదేవిధంగా కర్నూల్ పెద్దాసుపత్రిలో ఓ మహిళ చికిత్స కొరకు అవసరమైన O+ve రక్తాన్ని కర్నూలులో ఉన్నటువంటి స్ఫూర్తి రక్తదాత రేవల్లి ఆనంద్ రక్తదానం చేశారు. రక్తం అవసరమైన వారికి అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్న స్ఫూర్తి రక్తదాతలను పలువురు అభినందించారు.

## కార్పొరేటర్ శర్వాణీ మూర్తి.33 వ డివిజన్లో గడప గడపకు మన ప్రభుత్వంలో పాల్గొన్న... ఎమ్మెల్యే విష్ణు




ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం. ప్రతి ఇంటా సంతోషం వెల్లివిరిసేలా రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు పేర్కొన్నారు. 33 వ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ శర్వాణీ మూర్తితో కలిసి మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. చల్లపల్లి వారి వీధి, గిరి వీధి, పిచ్చ రాజు వీధి, తిరుమలరాజు వీధులలో గడప గడపకు వెళ్లి ప్రతిఒక్కరినీ పేరుపేరునా పలకరించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ లబ్ధిని తెలియజేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాలు పేద కుటుంబాలకు అండగా నిలిచి, ఆర్థికంగా భరోసా కల్పిస్తున్నాయని మల్లాది విష్ణు తెలిపారు. సీఎం జగన్ నాయకత్వంలో ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం గత నాలుగేళ్ల కాలంలో అందించిన సంక్షేమ పథకాలను ప్రతి గడపకు తీసుకువెళ్లి, అర్హులైన వారందరికీ లబ్ధి చేకూర్చామని చెప్పారు. అలాగే ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఒక యజ్ఞంలా ముఖ్యమంత్రి అమలు చేస్తున్నారని మల్లాది విష్ణు తెలిపారు. ఈ కార్యక్రమంలో వచ్చిన సమస్యలను నూటికి నూరు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్ని శాఖల అధికారులు, సిబ్బందికి సూచించారు. .ఏమాత్రం వెనకడుగు వేయకుండా 'వాహనమిత్ర'.పర్యటనలో భాగంగా ఆటో కార్మికులతో ఎమ్మెల్యే మల్లాది విష్ణు కాసేపు ముచ్చటించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సొంత వాహనం ఉన్న ఆటో, ట్యాక్సీ డ్రైవర్లకు ఏటా రూ. 10 వేల ఆర్థిక సాయాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తోందని చెప్పారు. సెంట్రల్ లో నాలుగో విడత ద్వారా 1,825 మందికి రూ. 1.82 కోట్ల లబ్ధి చేకూర్చడం . కార్యక్రమంలో, డివిజన్ కోఆర్డినేటర్ దోనేపూడి శ్రీనివాస్, నాయకులు లంకా బాబు, చల్లా సుధాకర్, కొల్లూరు రామకృష్ణ, ఉప్పు రంగబాబు, మైలవరపు రామకృష్ణ, సనత్, చాంద్ శర్మ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధి పార్కు పక్కన రైల్వే బ్రిడ్జి దగ్గర డ్రైనేజిని క్షేత్ర స్థాయిలో పరిశీలించిన.. కమిషనర్

ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ కార్పొరేషన్. కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఐ.ఏ.ఎస్ మంగళవారం నగరంలోని రాజీవ్ గాంధి పార్కు పక్కన రైల్వే బ్రిడ్జి దగ్గర డ్రైనేజిని క్షేత్ర స్థాయిలో పరిశీలించి అధికారులకు పలు ఆదేశాలు ఇచ్చారు. అదేవిధంగా అక్కడ విద్యుత్ దీపాలు, ప్రహరీ గోడ నిర్మాణం, సుందరీకరణకు కావలసిన అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఖాళీగా ఉన్న ప్రదేశాము కనిపించకుండా డిజైన్ వాల్ నిర్మించమని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. తదుపరి వెహికల్ డిపో పక్కన గల రైవస్ కాలవను పరిశీలించి ఈ సందర్బంలో గ్యాంగ్ వర్కర్ లను ఏర్పాటు చేసి కాలువ ఒడ్డున పేరుకుపోయే చెత్త మరియు వ్యర్ధములను ఎప్పటికప్పుడు పూర్తి స్థాయిలో తొలగించి పరిసరాలు అన్నియు పరిశుభ్రగా ఉండేలా చూడాలని చీఫ్ మెడికల్ అధికారిని ఆదేశించారు. తదుపరి హనుమాన్ పేట లోని పలు అంతర్గత రోడ్ల యందు పారిశుధ్య నిర్వహణ తీరు మరియు డ్రెయిన్లలో మురుగునీటి పారుదల విధానము పరిశీలించి వీధులు అన్నియు పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని, డ్రెయిన్ నందు మురుగునీటి పారుదలకు అవరోదకరంగా ఉన్న చెత్త మరియు వ్యర్ధములను తొలగించి మురుగునీరు సక్రమముగా ప్రవహించేలా చూడాలని ఆదేశించారు. మైక్రో పాకెట్ ప్రకారం సిబ్బంది ద్వారా ఇంటింటి చెత్త సేకరణ మరియు సి అండ్ జీ వాహనముల పనితీరును స్వయంగా పరిశీలించి నివాసాలలో మూడు బిన్స్ ద్వారా చెత్తను వేరుచేస్తున్నది లేనిది స్థానికులను అడిగితెలుసుకొని పారిశుధ్య సిబ్బంది విధిగా చెత్తను విభజించి సేకరించాలని ఆదేశిస్తూ, డివిజన్లలో చేపట్టిన పలు అభివృద్ధి పనుల యొక్క పురోగతిని పర్యవేక్షిస్తూ, అధికారులను వివరాలుఅడిగితెలుసుకొన్నారు. తదుపరి 22 డివిజన్ లో బియ్యంకోట్ల బజార్ నందు పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని, సైడ్ డ్రెయిన్లలో ఎప్పటిప్పుడు పూడిక తీయాలని, కూలిన డ్రెయిన్లకు తక్షణమే మరమ్మతులను చేపట్టాలని సంబందిత అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యలు, వార్డు సచివాలయాల ద్వారా అందుతున్న సేవలను స్థానికులను అడిగి తెలుసుకొని, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, అర్హులందరికీ పథకాలు అందుతున్నదీ లేనిదీ ఆరా తీశారు. ఈ పర్యటనలో ఎస్.ఇ. రామ మోహన్ రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఏ.ఎస్.ఎన్ ప్రసాద్, వి.చంద్ర శేఖర్, ప్రజారోగ్య అధికారులు, శానిటరీ ఇన్స్పెక్టర్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## బదలీ జరిగిన అందరు ఉపాధ్యాయులనున వెంటనే రిలీవు చేయాలి: ఎపిటిఎఫ్(1938) డిమాండ్



గుంటూరు'- ఉమ్మడి గుంటూరు పరిదిలోని పరిదిలో ఇటివల బదలీ అయన ఉపాద్యాయులను వెంటనే రిలీవు చేయాలనీ ఎపిటిఎఫ్ (1938) జిల్లా ప్రదాన కార్యదర్శి శ్రీ మేకల సుబ్బారావు గుంటూరు రిజినల్ జాయింట్ డైరెక్టర్ శ్రీ సుబ్బారావు గారిని కోరారు. మంగళవారం నాడు ఆర్.జె.డి కార్యాలయం లో వారికి వినతిపత్రం ను ఇచ్చారు. ఈ బదలీ కాబడిన అన్ని క్యాడర్ల స్కూల్ అసిస్టెంట్, ఎస్.జి.టి,పండిట్, పి.డిలను అందరుని సబ్స్ ట్యూట్ ఉన్నా,లేకున్నా రిలీవ్ చేయాలనీ ఆ మేరకు ఏర్పడిన మండలాలో సెకండరీ గ్రేడ్ ఉపాద్యాయులను గానీ,ఉన్నత పాఠశాల్లో ఏర్పడిన స్కూల్ అసిస్టెంట్ కొరతను బట్టీ వర్క్ అడ్జస్టుంట్,మరయు విద్యాశాఖ ప్రత్నామ్యాయ ఏర్పాటు లు చేయాలనీ ఎపిటిఎఫ్ ( 1938) పక్షాన రీజనల్ జయాంట్ డైరెక్టర్ వారికి ప్రాతినద్యం చేయడమజరిగిందనీ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సుబ్బారావు తెలిపారు

ఉమ్మడి గుంటూరు, ప్రకాశం నెల్లూరు జిల్లా బదలీ జరిగిన కొన్ని సాంకేతిక సమస్య ల వలన భాదపడుతు,వారు ఇంకా జాయున్ కాని వారి సమస్యలను కూడ పరిష్కారం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ కట్టెబోయిన నరసింహారావు కోరారు. గుంటూరు జిల్లా ప్రదాన కార్యదర్శి మేకల సుబ్బారావు, జిల్లాసహాధ్యక్షులు పి.రమేష్ తదితరులు పాల్గొన్నారు

## సరిహద్దు దాటేందుకు యత్నించిన ఉగ్రవాదులను హతమార్చిన ఆర్మీ..



జమ్మూ కాశ్మీర్ ప్రజాపాలన ప్రతినిధి: అలజడి రేపేందుకు పాకిస్తాన్ ఎప్పుడూ కుయుక్తులు పన్నుతూనే ఉంది. భారత్-పాకిస్తాన్ మధ్య నియంత్రణ రేఖను దాటించి ఉగ్రవాదులను జమ్మూ కాశ్మీర్ లోకి పంపే ప్రయత్నం చేస్తోంది..ఇప్పటికే సరిహద్దును ఆనుకుని పాకిస్తాన్ వైపు ఉగ్రవాదలు లాంచింగ్ ప్యాడ్స్ సిద్ధంగా ఉన్నాయి. అదును దొరికితే వారిని భారత్ లోకి పంపేందుకు చూస్తోంది పాకిస్తాన్ ఆర్మీ. ఇదిలా ఉంటే తాజాగా ఈ రోజు ఇద్దరు ఉగ్రవాదులు నియంత్రణ రేఖ దాటి భారత్ లోకి ప్రవేశించే ప్రయత్నం చేశారు. దీంతో అప్రమత్తం అయిన భద్రతా బలగాలు ఉగ్రవాదులిద్దర్ని కాల్చి చంపేశాయి. ఈ ఘటన జమ్మూ కాశ్మీర్ లోని కుప్వారా జిల్లా మచిల్ సెక్టార్ లో చోటు చేసుకుంది. ఇద్దరు ఉగ్రవాదులను ఎల్ఓసీ వద్ద ఆర్మీ, కుప్వారా పోలీసులు జాయింట్ ఆపరేషన్ లో హతమార్చినట్లు కాశ్మీర్ జోన్ పోలీసులు ట్వీట్ చేశారు. గత నెలలో శ్రీనగర్ లో జరిగిన జీ20 సమ్మిట్ ను భగ్నం చేసేందుకు ఇలాగే పాకిస్తాన్ మద్దతు ఉన్న ఉగ్రవాదులను జమ్మూ కాశ్మీర్ లోకి పంపే ప్రయత్నం చేసింది.

## పట్టణ 17వ వార్డు ఇన్చార్జి వర్ల రత్నం యూత్ కు క్రికెట్ కిట్టు అందజేసిన మాజీ ఎమ్మెల్యే యరపతినేని



పిడుగురాళ్ల జూన్ 12 ప్రజాపాలన ప్రతినిధి: పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం పిడుగురాళ్ల పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురజాల మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాస రావు చేతులు మీదగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు కనిగిరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పిడుగురాళ్ల పట్టణ 17వ వార్డు ఇంచార్జి వర్ల రత్నం యూత్ కి క్రికెట్ కిట్టు అందజేయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పాండురంగ శ్రీను,బీసీ సెల్ అధ్యక్షులు వల్లెపు రామకృష్ణ,క్లస్టర్ ఇంచార్జి పిల్లి చెన్నారావు,రాష్ట్ర కుమ్మర శాలివాహన సాధికార సమితి మీడియా కోఆర్డినేటర్ నడికుడి వెంకటేశ్వరరావు,మొండిబండ సాధికార సమితి కన్వీనర్ బిజ్జిలి వెంకట్రావు,శేగు సురేష్,గోళ్ళ కిరణ్,చల్లగుండ్ల పేతురు,చల్లగుండ్ల రూబెన్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్నల్ రోడ్లకు ప్రాధాన్యత ఇవ్వండి: డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి



తిరుపతి ప్రజాపాలన ప్రతినిధి: :తిరుపతి నగరంలోని ఇంటర్నల్ రోడ్లకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు తిరుపతి నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి. తిరుపతి లక్ష్మీపురం సర్కిల్ లోని యుడిసి, ఓల్డ్ తిరుచానూరు రోడ్డు లో బిటి రోడ్డు, ఎస్ జి ఎస్ కాలేజీ ఇంటర్నల్ రోడ్డు పనులను డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు ఎస్.కె.బాబుతో కలిసి డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా భూమన అభినయ్ రెడ్డి మాట్లాడుతూ మాస్టర్ ప్లాన్ రోడ్లకు ఎటువంటి ప్రాధాన్యతనిచ్చి పూర్తి చేశామో, అదేవిధంగా ఇంటర్నల్ రోడ్లకు అంతే ప్రాధాన్యతనిచ్చి పూర్తి చేస్తున్నామన్నారు. రోడ్లను నాణ్యత ఉండేవిధంగా వేస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశానుసారం తిరుపతి నగరాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కోటూరు అంజినేయులు, టౌన్ బ్యాంకు డైరెక్టర్ అమర్ నాథ్ రెడ్డి, అంకాలమ్మ గుడి చైర్మన్ లక్ష్మయ్య, ఎస్.కె. జానీ, మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, డిఈ సంజీవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ యరడ్ల ఆంజనేయ రెడ్డి చేతుల మీదుగా. జగనన్న విద్యా కానుక కిట్ల పంపిణీ




ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ పశ్చిమ నియోజకవర్గం భవానిపురం 40వ డివిజన్ లో ఎస్ ఎం ఎ. ఖుద్దూస్ మున్సిపల్ కార్పొరేషన్ హై స్కూల్ మరియు కనమర్లపూడి సుబ్బారావు మున్సిపల్ కార్పొరేషన్ ఎలిమెంటరీ స్కూల్ నందు నాలుగవ విడత జగనన్న విద్యా కానుక కిట్ల పంపిణీ కార్యక్రమంలో 40వ డివిజన్ కార్పొరేటర్. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్. స్టాండింగ్ కమిటీ సభ్యులు. యరడ్ల ఆంజనేయ రెడ్డి .పాల్గొని విద్యార్థులకు విద్యా కానుక కిట్లు పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో. స్కూల్ ఉమర్ ఆలీ ఉషా రాణి .స్కూల్ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో మూడు రోజులపాటు తేలికపాటి వర్షాలు!



అమరావతి: ప్రజాపాలన ప్రతినిధి: రానున్న మూడు రోజుల పాటు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది. .ఒకట్రెండు చోట్ల ఉరుములతో కూడిన వర్షం కురిసే సూచనలు ఉన్నాయని తెలిపింది. గంటకు 30-40కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశముందని పేర్కొంది. రాయలసీమ ప్రాంతంలో వేడి, తేమతో కూడిన అసౌకర్యమైన వాతావరణం ఏర్పడే అవకాశమున్నట్లు తెలిపింది. మరోవైపు తెలంగాణలోనూ ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. పశ్చిమ దిక్కు నుంచే వీచే గాలులు తెలంగాణ మీదుగా తక్కువ ఎత్తులో వీస్తున్నట్లు వాతావరణ కేంద్రం సంచాలకురాలు నాగరత్న తెలిపారు. రాబోయే మూడు రోజులపాటు తెలంగాణలో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు ఆమె చెప్పారు. ఇవాళ రాష్ట్రంలో కొన్ని చోట్ల మెరుపులతో కూడిన వర్షం కురిసే సూచనలు ఉన్నాయన్నారు. ఆదిలాబాద్, ఖమ్మం, ములుగు, కొమరం భీం, మంచిర్యాల, కొత్తగూడెం, సూర్యాపేట, భూపాలపల్లి జిల్లాల్లో ఇవాళ వడగాలులు వీచే అవకాశముందని చెప్పారు..

## రోడ్ నిర్మాణంలో బాగంగా బాలలాయం కార్యక్రమంలో పాల్గొన్న శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్ అంజూరుతారకశ్రీనివాసులు



ప్రజాపాలన న్యూస్. శ్రీకాళహస్తి :శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంకు దిగువ సన్నిధి విధి నందు స్వామి అమ్మవాళ్ళ దర్శనానికి వచ్చే భక్తులకు కోసం ఎప్పుడు చేస్తున్న 50 అడుగుల రోడ్డు నిర్మాణం పనులు భాగంగా అక్కడ ఉన్న బ్రాహ్మణ సేవా సంఘం రావి చెట్టు మరియు అక్కడ నెలకొల్పిన నాగ శిలలును శ్రీ ప్రకాశం పంతులు ఆధ్వర్యంలో బాలాలయం కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు గారు పాల్గొన్నారు. దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంకు అనునిత్యం దర్శనం కోసం లక్షలాది మంది భక్తులు స్వామి అమ్మవారు దర్శనానికి వస్తుంటున్నారు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా దిగువ సన్నిధి వీధి నందు దేవస్థానం ఆధ్వర్యంలో నూతనంగా 50 అడుగుల రోడ్డు నిర్మాణం పనులు చేపట్టారు అందులో భాగంగా బ్రాహ్మణ సేవా సంఘం నందు నాగ శిలలను ఈ రోజు శ్రీ ప్రకాశం పంతులు గారు ఈ యొక్క నాగ శిలలను బాలాలయం ఏర్పాటుచేసి రావి చెట్టు పక్కనే శిలలు ప్రతిష్ట చేయడానికి ఏర్పాటు చేశారులి. ఈ కార్యక్రమంలో అర్చకులు సింగరాజు బాలసుబ్రమణ్యం శాస్త్రి ,దర్భా తులసీరాం శర్మ,పూని సుబ్రమణ్య మహేష్ శర్మ,శిరోభూషణం సునీల్ శర్మ, మరియు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజా సమస్యల పరిష్కార అన్వేషణకై జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్



రాజుపాలెం ప్రజా పాలన ప్రతినిధి: "జనసేన వారాహి వాహనం"పర్యటన విజయవంతం అవ్వాలని ఆకాంక్షిస్తూ రాజుపాలెం మండలం జనసేన పార్టీ ఆధ్వర్యంలో బెల్లంకొండ అడ్డ రోడ్డు వద్ద ఉన్న కోళ్లూరు ప్రసన్న ఆంజనేయ స్వామి దేవస్థానం నందు ప్రత్యేక "ఆకుపూజా"కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజుపాలెం మండలం జనసేన పార్టీ నాయకులు పసుపులేటి వెంకటస్వామి,గ్రంధి సదాశివరావు,అంచల అనేష్,అల్లంశెట్టి వెంకటేశ్వర రావు,బెల్లంకొండ మండలం అధ్యక్షులు తోట.రమాదేవి మండల ప్రధాన కార్యదర్శి కేదారి రమేష్,కార్యదర్శి పసుపులేటి ఓబయ్య,సంయుక్త కార్యదర్శి చెవుల.ఆంజనేయులు రాజుపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు నారపుశెట్టి.కోటేశ్వరరావు, గణపవరం గ్రామ పార్టీ అధ్యక్షులు బెల్లంకొండ.వాసు,బ్రాహ్మణపల్లి గ్రామ అధ్యక్షులు గ్రంధి.బాలంజనేయులు,తోట నాగేశ్వరావు, బన్వల. వెంకటస్వామి,పగడాల.నరసింహారావు, అంచుల.వెంకయ్య, పెమ్మా. అతిలేష్,పెమ్మా వెంకటేష్ మరియు రాజుపాలెం మండలం జనసేన పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈనెల16న హైవే పై ఆర్టీసీ బస్టాండ్ శంకుస్థాపన

### ప్రభుత్వవిప్,ఎమ్మెల్యే సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట జూన్ 14 ప్రజాపాలన ప్రతినిధి పట్టణ ప్రజల చిరకాల వాంఛ అయిన నేషనల్ హైవే బస్టాండ్ నిర్మాణానికి వేదిక సిద్ధమైంది. ఈసందర్భంగా మంగళవారం నాడు జగ్గయ్యపేట పట్టణ సమీపంలోని 65వ నెంబర్ జాతీయ రహదారిపై ఫుట్ ప్లాజా వద్ద నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఆర్టీసీ హైవే బస్టాండ్ నిర్మాణానికి ఈనెల 16వ తేదీన శంకుస్థాపన జరుగు తుందని ప్రభుత్వవిప్,ఎమ్మెల్యే సామినేని ఉదయభా ను పేర్కొన్నారు త్వరలో శంకుస్థాపన జరగనున్న దృ ష్ట్యా బస్టాండ్ నిర్మించనున్న స్థలాన్ని ఆర్టీసీ ఆర్.ఎం దానంతో కలిసి ఉదయభాను పరిశీలించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్గయ్యపేట పట్ట ణం అభివృద్ధి చెందాలంటే ముఖ్యంగా ఆర్టీసీ బస్టాం డు జాతీయ రహదారిపై ఉండాలన్నారు,ఇదే మాదిరి గా ఉన్న నందిగామ,కోదాడ పట్టణాలు ఎంతో అభి వృద్ధి చెందని అదే మాదిరిగా జగ్గయ్యపేట కూడా హై వేపై ఉంటే మరింతగా అభివృద్ధి చెందుతుందని తె లిపారు.పట్టణం జాతీయ రహదారి వరకు విస్తరించ డంతోపాటు సుదూర ప్రాంతాలకు వెళ్లి అన్ని బస్సు లు హైవే బస్టాండ్ లో ఆగుతాయని దీని ద్వారా ప్ర జలకు ఇబ్బందులు తొలుగుతాయని అన్నారుహైవేపై బస్టాండు ఏర్పాటు చేయడం వల్ల పరిసర ప్రాంతాల ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని,వారికి దూర భారం కూడా తగ్గుతుందని తెలియజేశారు. ఈ కా ర్య క్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరా వు,మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్,పట్టణ పార్టీ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ బాజీ,యువజన వి భాగం అధ్యక్షులు ఆవాల భవాని ప్రసాద్,పట్టణ కౌ న్సిలర్లు గింజుపల్లి వెంకట్రామయ్య, బాలస్వామి, ఆ ర్టీసీ సివిల్ ఇంజనీరింగ్ అధికారులు, పట్టణ ఆర్టీసీ డి పో మేనేజర్ మార్గాన్ని రఘురాం, తదితరులు పాల్గొ న్నారు.

# బాబోయ్ ఫీజులు..

## ప్రైవేటు స్కూళ్లపై విద్యాశాఖ అధికారులు తనిఖీలు నిల్

## ఇష్టానుసారంగా పెంచిన ఫీజులు..

## పల్నాడు జిల్లాలో విద్యాశాఖ అధికారులు కళ్ళు మూసుకున్నారా ?

## ప్రైవేటు స్కూళ్లు దోపిడీలో పల్నాడు జిల్లా విద్యాశాఖ అధికారులు భాగస్తులా ?

## ఫీజుల నియంత్రణలో కళ్లెం వెయ్యరా ?

## కార్పొరేట్ స్కూళ్ల పేరుతో దోపిడే దోపిడీ



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూన్ 13. (ప్రజా పలన ప్రతినిధి): పల్నాడు జిల్లా ముఖ్య కేంద్రమైన నరసరావుపేటలో ప్రైవేటు స్కూల్లో ఫీజులు దోపిడీలో విద్యార్థుల తల్లిదండ్రులు బలైపోతున్నారు. కార్పొరేట్ నస్కూల్ పేరుతో ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్న విద్యాశాఖ అధికారులు మాత్రం మాకేమి తెలియదు వేమేమి చూడలేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. జూన్ మాసంలో స్కూలు ప్రారంభం అవుతున్న ఇంతవరకు విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ నస్కూళ్లపై తనిఖీలు చేయడంలో విఫలమయ్యారు. టెక్నో స్కూల్, కార్పొరేట్ స్కూలు అంటూ లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్న విద్యాశాఖ అధికారులు మాత్రం కళ్ళు మూసుకొని కూర్చున్నారు. నూతన పల్నాడు జిల్లాలో జిల్లాస్థాయి అధికారులు జిల్లా కేంద్రంలో ఉన్న పట్టి పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. కొన్ని స్కూళ్లలో ఫీజులు పుస్తకాలు డ్రస్సులు తో లక్షల వసూలు చేస్తున్నారు. విద్యార్థుల ను ఇంగ్లీష్ మీడియం లో చదివించుకోవాలని వారి తల్లిదండ్రులు ఎంతో ఆశతో ప్రైవేటు స్కూల్లో చేర్పిస్తుంటే ఫీజులు భయంతో అల్లాడిపోతున్నారు. ప్రైవేటు స్కూల్లో యాజమాన్యం ఆయా నస్కూల్లో పనిచేసే ఉపాధ్యాయుల ను ఇంటింటికి తిప్పుతూ మా స్కూలు మంచిది మంచి రిజల్ట్ మేము ఇస్తామంటూ గడపగడపకు తిప్పుతూ ఉపాధ్యాయులకున్న గౌరవం పోగొడుతున్నారు . గురువే దైవం అనే పద్ధతిపోయి గురువుల్ని ఇంటింటికి తిప్పుతున్నారు. కనీస సౌకర్యం లేని కార్పొరేట్ స్కూల్లో ఫీజులు వసూళ్లు లో మాత్రం రికార్డులు సృష్టిస్తున్నారు. ప్రభుత్వం ప్రవేటు స్కూళ్లకు ఫీజు నియంత్రణ చేసిన విద్యాశాఖ అధికారులు మాత్రం ఎక్కడా తనిఖీలు చేయరు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫీజు నియంత్రణను ఎక్కడ అమలు చేస్తున్నారు కూడా తెలియని పరిస్థితిలో విద్యాశాఖ ఉంది. జూన్ నెల వచ్చిందంటే విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన గురవుతున్నారు లక్షల లక్షలు ఫీజులు కట్టించుకుని కనీస విద్యా అర్హత లేని టీచర్లను ఉపాధ్యాయులుగా చేర్చుకొని విద్యార్థులకు చదువులు అందిస్తున్నారు .అనుభవం లేని టీచర్లతో విద్యను అందిస్తున్నారు. పేరుకే కార్పొరేట్ స్కూల్ కానీ విద్య మాత్రం సున్నా. ప్రభుత్వం ఫీజులు నియంత్రణలో ఎన్ని ఆదేశాలు ఇచ్చిన ప్రైవేటు స్కూళ్లపై తనిఖీలు మాత్రం విద్యాశాఖ అధికారులు ఎందుకు చేయటం లేదు అర్థం కాని ప్రశ్న. పలానా స్కూల్లో ఫీజులు ఎక్కువ వసూలు చేస్తున్నారని విద్యాశాఖ అధికారులకు తెలిసిన ఉపయోగం లేదు అని విద్యార్థి తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేట్ నస్కూళ్లలో ఫీజులు నియంత్రించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

## రానున్న ఎన్నికలలో తెలుగుదేశాని దే ఘన విజయం

### నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు



పల్నాడు జిల్లా .నరసరావుపేట. జూన్ 13 (ప్రజాపాలన ప్రతినిధి.): భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో ఇంటింటికి చదలవాడ కార్యక్రమాన్ని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు సోమవారం నాడు రావిపాడు గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు,యువకులు,వృద్ధులు,అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని డా.చదలవాడకు సంఘీభావం తెలిపారు. ఈ సంధర్బంగా డా.చదలవాడ మాట్లాడుతూ....టీడీపీ మిని మ్యానిఫెస్టోలో యువత,విద్యార్థి,మహిళలు,రైతులకు పెద్దపీట వేశామన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే పెట్టుబడి సాయం కింద రైతులకు ఏడాదికి రూ. 20 వేలు అందచేస్తామన్నారు. రాష్ట్రంలోని 2 కోట్ల మంది మహిళలకు ప్రతి నెలా రూ. 1500 చొప్పున 5 ఏళ్లలో రూ. 90 వేలు ఇస్తామన్నారు. ఇంట్లో ఎంత మంది విద్యార్థులుంటే అందరికీ ఏడాదికి రూ. 15 వేలు,మహిళలకు ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తామని తెలిపారు. 5 ఏళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని అప్పటి వరకు నిరుద్యోగులకు నెలకు రూ. 3 వేల భృతి ఇస్తామన్నారు. పాలన చేతకాని జగన్ రెడ్డి రాష్ట్రాన్ని సమస్యల సుడిగుండలోకి నెట్టారని అన్నారు. అన్న క్యాంటీన్ మూసివేసి పేదల పొట్ట కొట్టారని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా గంజాయి,మద్యం,గుట్కా మాఫియా చెలరేగిపోతున్నాయన్నారు. రాష్ట్రం నుంచి అరచాక పాలనను తరిమికొట్టి టీడీపీని గెలిపించుకునేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. నరసరావుపేట నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దోచుకుంటున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావటం ఖాయమని తాను నరసరావుపేట ఎమ్మెల్యేగా గెలవటం ఖాయమని డా.చదలవాడ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి వెంకట నర్సయ్య,గోనుగుంట్ల కోటేశ్వరరావు,పూదోట సునీల్,వేల్పుల సింహాద్రి యాదవ్,మనుకొండ శివప్రసాద్,బండారుపల్లి విశ్వేశ్వరరావు,కడియాల రమేష్,ఫ్రాన్సిస్,కన్యదర రాజు,పూదోట హృదయ రాజు,మెడబలిమి రాజేష్,పట్టపు కొండయ్య,సూరి,కురావాటి ఆంజనేయులు,శీలు బాబురావు,కుమ్మేత కోటి రెడ్డి, దాసరి ఉదయ్ శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ ఆధ్వర్యంలో మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నేడు మాదిగల ఆత్మీయ సమ్మేళనం




పల్నాడు జిల్లా .నరసరావుపేట .జూన్ 13 (ప్రజాపాలన ప్రతినిధి): తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర కార్యాలయంలో నేడు మాదిగల ఆత్మీయ సమ్మేళనానికి పార్టీ అధినాయకత్వం పిలుపునిచ్చింది. ఈ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొనడానికి నరసరావుపేట నియోజకవర్గ మాదిగ సోదరులు నరసరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయం చేరుకొని ప్రయాణానికి సిద్ధమయ్యారు. మాదిగ సోదరుల ఆత్మీయ సమ్మేళనానికి నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు పచ్చ జెండా ఊపి కార్యకర్తలను సాగనంపారు.

## ఎస్సీ ,ఎస్టీ రైతులకు సిసిఆర్సి కార్డ్స్ ఇప్పించేందుకు చేస్తున్న కృషి అభినందనీయమం

### పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్



పల్నాడు జిల్లా .నరసరావుపేట జూన్ 13 (ప్రజా పాలన ప్రతినిధి): ఎస్సీ ,ఎస్టీ రైతులకు సిసిఆర్సి కార్డ్స్ ఇప్పించేందుకు చేస్తున్న కృషి అభినందని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ అన్నారు. పంట సాగుదారులకు అనగా కౌలు రైతులకు పంట రుణాలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకునేందుకు సిసిఆర్సి కార్డ్స్ మంజూరు చేయటం జరుగుతుందని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ అన్నారు. మంగళవారం దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో పంట సాగుదారుల చట్టంపై ప్రచారోద్యమం కరపత్రాలను ఆవిష్కరించడం జరిగిందని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ గుంటూరు పల్నాడు జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప ,ఏరియా కోఆర్డినేటర్స్ మేడే వెంకటరమణ, గడ్డిపర్తి కోటి రత్నం అన్నారు. జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ పంట సాగుదారులకు ప్రచార ఉద్యమం నిర్వహించి కరపత్రాలు, ఆటో ప్రచారం, గ్రామ సమావేశాలు నిర్వహించి ఎస్సీ ,ఎస్టీ రైతులకు సిసిఆర్సి కార్డ్స్ ఇప్పించేందుకు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. పల్నాడు జిల్లా వ్యవసాయాధికారి మురళి మాట్లాడుతూ ప్రతి కవులు రైతుకు సాగుదారు కార్డు జారీ చేసి బ్యాంకుల ద్వారా పంట రుణాలు ఇప్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రెవెన్యూ గ్రామంలో రైతు భరోసా కేంద్రాల నందు గ్రామ అవగాహన సదస్సులు ఏర్పాటు చేయటం జరిగిందని, దానిలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ (డి.బి.ఆర్.సి) స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు కూడా భాగస్వాములు కావాలని కావున ప్రతి కవులు రైతు ఈ సదస్సులో పాల్గొనే విధంగా చూడాలని, కార్డులు పొందిన ప్రతి ఒక్కరికి రైతు భరోసా ,పంట రుణాలు, బ్యాంకు రుణాలు ఇప్పించేందుకు దళిత బహుజన రిసోర్సెంటర్ కృషి చేస్తుందని సంస్థ చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని వారన్నారు

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 15, జూన్ 2023

## జగన్ సర్కార్‌పై బీజేపీ కొత్త గళం

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాలుగేళ్ల పాలనలో ఆంధ్రప్రదేశ్ సాధించిన పురోగతి ఏమిటని భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాశ్ నడ్డా, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ప్రశ్నించారు. గత వారాంతంలో ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించిన బీజేపీ అగ్రనాయకులు తాము ప్రసంగించిన సభల్లో జగన్ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ఆ ఇరువురి ప్రకటనలతో వైసీపీ సర్కార్ పట్ల బీజేపీ రాజకీయ దృక్పథం ఏమిటో రాష్ట్ర ప్రజలకు అర్థమై ఉండాలి. జగన్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ రాష్ట్రంలో అవినీతి పెరిగిపోయిందని, రైతుల ఆత్మహత్యల్లో ఏపీ మూడో స్థానంలో ఉన్నదని అమిత్ షా వ్యాఖ్యానించడం కీలక ప్రాధాన్యాన్ని సంతరించుకున్నది. ఆంధ్రప్రదేశ్‌లో పేదలకు అందచేస్తున్న బియ్యంతో సహా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ కేంద్రానికి సంబంధించినవేనని, జగన్ ఫోటోతో వాటిని రాష్ట్ర ప్రభుత్వ పథకాలుగా ప్రచారం చేసుకుంటున్నారని ఆయన దుయ్యబట్టారు. విశాఖపట్టణం విద్రోహులకు అడ్డాగా మారిందని కూడా అన్నారంటే ఏపీలో జరుగుతున్న దుర్మార్గాల గురించి ఆయనకు ఎంత సమాచారం ఉన్నదో అర్థమవుతుంది. పార్టీ జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాశ్ నడ్డా కూడా ఆంధ్రప్రదేశ్‌లో జరగని కుంభకోణం లేదని, ప్రస్తుత ప్రభుత్వ హయాంలో ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని కూడా లేని దుస్థితి ఏర్పడిందని, ప్రధాని మోదీ వచ్చి శంకుస్థాపన జరిపినా రాజధాని నిర్మాణం కాలేదని, రాజధానికి భూములు ఇచ్చిన రైతులను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నారని ఎత్తి చూపారు. ఏపీలో శాంతిభద్రతల పరిస్థితి చూస్తుంటే తనకు ఎంతో భయం వేస్తోందని అన్న నడ్డా ఏపీలో జరుగుతున్న ఓటు బ్యాంకు రాజకీయాలను కూడా తీవ్రంగా విమర్శించారు. అటు హెూంమంత్రి, ఇటు పార్టీ అధ్యక్షుడు ఇరువురూ ఏపీలో వైసీపీ పాలనకు చరమగీతం పాడాలని ప్రజలకు పిలుపునిచ్చారు. గత నాలుగేళ్లుగా మౌనంగా ఉండి, ఇప్పుడు వైసీపీ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని కొందరు నిత్యశంకితులు వ్యాఖ్యానిస్తున్నారు. నిజానికి బీజేపీ జాతీయ నాయకత్వం ఏనాడూ తాము అధికారంలో లేని ఏ రాష్ట్రంలోనూ నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర వహించకూడదని తమ రాష్ట్ర నాయకులకు చెప్పలేదు. గతంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ విశాఖపట్టణం వచ్చినప్పుడు కూడా పార్టీ నేతలతో మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వ పాలనలో జరుగుతున్న తప్పిదాలను ఎత్తి చూపాలని నిర్దేశించారు. బీజేపీ జాతీయ విధానాలకు అనుగుణంగానే రాష్ట్ర నాయకత్వం జగన్ ప్రభుత్వంపై ఛార్జిషీటు తయారు చేస్తోంది. అమరావతి రైతులకు మద్దతుగా బీజేపీ ఎన్నో నిరసన కార్యక్రమాలను నిర్వహించింది. ప్రధాని మోదీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ రాష్ట్రం పట్లా వివక్ష చూపే విధానాన్ని అనుసరించడం లేదు. ఫైనాన్స్ కమిషన్, రిజర్వు బ్యాంకు, కాగ్, నీతీ ఆయోగ్ వంటి సంస్థల ప్రతిపాదనలకు అనుగుణంగా ఏ పార్టీ అధికారంలో ఉన్నదనే విషయంతో నిమిత్తం లేకుండా అన్ని రాష్ట్రాలకు నిధుల పంపిణీ చేస్తూనే ఉన్నది. తాజాగా సోమవారమే అన్ని రాష్ట్రాలకు పన్నుల పంపిణీ క్రింద కేంద్రం రూ.లక్షా 18వేల కోట్లకు పైగా నిధులు విడుదల చేసింది. రాజకీయాలకూ, ఆర్థికాభివృద్ధి సాధనకు మోదీ ప్రభుత్వం ఏనాడూ ముడిపెట్టలేదు. రాష్ట్రాలు అభివృద్ధి అయినప్పుడే దేశం అభివృద్ధి అవుతుందని, ప్రపంచ పటంలో దేశం అగ్ర దేశాల సరసన స్థానం పొందాలని మోదీ నిత్యం ఆకాంక్షిస్తుంటారు. అందుకే ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని, ఉచితాలను అనుచితంగా అందించరాదని మోదీ పలుసార్లు ముఖ్యమంత్రుల సమావేశంలో రాష్ట్రాలను హెచ్చరించారు. రాష్ట్రాలు ఆర్థిక క్రమశిక్షణ పాటించి అభివృద్ధి దిశన ముందుకు సాగేందుకు దిశానిర్దేశం చేయడమే మోదీ సారథ్యంలోని కేంద్రం ఉద్దేశం కాని, ఏనాడూ కేంద్రం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరించలేదు. జగన్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో పెరిగిపోతున్న తీవ్ర వ్యతిరేకత గురించి కూడా బీజేపీ జాతీయ నాయకత్వానికి స్పష్టంగా తెలుసు. అందువల్లే జగన్ సర్కార్‌ను రాజకీయంగా ఎండగట్టాలని బీజేపీ భావిస్తోంది. 2024 సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బీజేపీకి దక్షిణాది ఎంతో కీలకమైనదని వేరే చెప్పనక్కర్లేదు. దక్షిణాది మాత్రమే కాదు, దేశంలో ప్రతి మారుమూల ప్రాంతం కూడా బీజేపీకి ఎంతో ముఖ్యం. అండమాన్ నికోబార్, లక్షద్వీప్ వంటి ద్వీపాల్లో మాత్రమే కాదు, ఈశాన్య రాష్ట్రాల్లో కూడా బీజేపీ నేతలు నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి మనోభావాలకు అనుగుణంగా పార్టీ కార్యక్రమాలు చేపడుతూ ఉంటారు. ఒక రాష్ట్రంలోనూ, ఒక నియోజకవర్గంలోనో ఓడిపోయినంత మాత్రాన చేతులు ముడుచుకుని నిరాశా నిస్పృహల్లో కూరుకుపోవడం బిజెపి తత్వం కాదు. క్రింద పడ్డ చోటే పైకి లేవాలని, ఎండిపోయిన భూములను కూడా సస్యశ్యామలం చేయాలని బిజెపి నిరంతరం కృషి చేస్తూ ఉంటుంది. భారతీయ జనతా పార్టీ ఎన్నికల సమయంలోనే కాకుండా నిత్యం ప్రజల మధ్య ఉంటూ, ఒక సేవా సంస్థగా పనిచేస్తూ ప్రజల మద్దతు చేపట్టేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతూ ఉంటుంది. అందులో భాగంగానే మోదీ సర్కార్ 9 సంవత్సరాల పాలనపై ప్రజలకు వివరించేందుకు జగత్ ప్రకాశ్ నడ్డా, ప్రజలతో సంబంధాలు పెట్టుకునేందుకు జనసంపర్క్ అభియాన్‌లో భాగంగా అమిత్ షా ఆంధ్రప్రదేశ్‌కు వచ్చారు. ఇలాంటి వందలాది కార్యక్రమాలు దేశ వ్యాప్తంగా బీజేపీ నిర్వహిస్తోంది. అదే సమయంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీజేపీ సంసిద్ధంగా ఉంటుంది. బూత్ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు వివిధ స్థాయిల్లో సంస్థాగత సమావేశాలు నిరంతరం జరుగుతూనే ఉంటాయి. ప్రతీ కార్యక్రమంలోనూ బిజెపి ఒక సైద్ధాంతిక భూమికతో పనిచేస్తూ పార్టీ సైద్ధాంతిక దృక్పథం, జాతీయ వాద విధానాల పట్ల కార్యకర్తలను, ప్రజలను జాగరూకులను చేస్తూనే ఉంటుంది. మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ఓటర్లతో సంబంధ బాంధవ్యాలు పెట్టుకుంటుంది. అందుకే ఇవాళ బిజెపి 18 కోట్లమందికి పైగా సభ్యులతో ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీగా గుర్తింపు పొందింది. బీజేపీ సామాజిక పునాది ఎంత విస్తరించిందంటే ఏపీలో ఒక్క సీటు లేనప్పటికీ అసంఖ్యాక ప్రజలు ఆ పార్టీ పట్ల ఆకర్షితులవుతున్నారు. మాజీ ముఖ్యమంత్రులు, మంత్రులతో సహా హేమాహేమీలు బీజేపీలో చేరేందుకు ఉత్సాహం ప్రదర్శిస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ గురించి, బీజేపీ గురించి తెలుగు గడ్డపై తెలియని వారు ఉండరంటే అతిశయోక్తి లేదు. సోషల్ మీడియాలో కూడా బిజెపి ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. ఒక రాష్ట్రంలో అధికారంలో లేనంత మాత్రాన ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వ సామర్థ్యాన్ని, బీజేపీని తక్కువ అంచనా వేయడానికి వీలు లేదని దేశంలోని అన్ని రాజకీయ పార్టీలకూ తెలుసు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న పార్టీలూ అందుకు మినహాయింపు కాదు.

# మద్దతు కాదు...మోసం..!




ఎం.ఎస్ స్వామినాథన్ కమిషన్ చేసిన సిఫార్సులను పక్కన పెట్టి వార్షిక ద్రవ్యోల్బణ ప్రాతిపదికన నామమాత్రంగా పెంచుతున్నారు తప్ప సాగు ఖర్చులను పరిగణనలోకి తీసుకోవటం లేదు. మరోవైపు మార్కెట్లో గోధుమలు, బియ్యం ధరల పెరుగుదల కనీస మద్దతు ధరల కంటే ఎక్కువగా ఉంటున్నది. దీనికి కారణం ఏమిటో ఎవరూ చెప్పరు. ప్రతిదానికీ ఉక్రెయిన్ సంక్షోభం అని చెప్పి తప్పించుకుంటున్నారు. అది ప్రారంభంగాక ముందే మన దేశంలో ధరల పెరుగుదల మొదలైందన్నది చేదు నిజం. ఖరీఫ్ వంటలకు కేంద్రం ప్రకటించిన కనీస మద్దతు ధరలు ద్రవ్యోల్బణం తగ్గించేందుకు తోడ్పడతాయని ఆర్థికవేత్తలు స్పందించారు. ఎన్నికల సంవత్సరంలో ధరలు పెరగకుండా, తద్వారా బిజెపికి జనం దూరం కాకుండా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కసరత్తులో భాగమే ఇది, రైతులకు మేలు చేసేది కాదని వేరే చెప్పనవసరం లేదు. తమ ప్రభుత్వ హయాంలో 2014-15లో ఏ గ్రేడ్ వరి మద్దతు ధర రూ.1,400 నుంచి 2023-24లో రూ.2,203కు అంటే రూ.803 పెంచినట్లు మోడీ సర్కార్ గొప్పగా చెప్పుకుంటున్నది. సగటున వార్షిక పెంపుదల 5.7 శాతం. అంతకు ముందు కాంగ్రెస్ ఏలుబడిలో 2004-05 రూ.590 నుంచి రూ.1,400కు పెరిగింది. రూ.810 పెరిగింది. సగటు వార్షిక పెరుగుదలలో చూస్తే 14 శాతం ఉంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో పత్తి గణనీయంగా సాగు చేస్తారు. కాంగ్రెస్ ఏలుబడిలో పొడవు పింజ పత్తి ధర రూ.1,760 నుంచి రూ.4,050 పెరిగింది. నికర పెరుగుదల రూ.2,290. వార్షిక సగటు 13 శాతం. అదే నరేంద్ర మోడీ కాలంలో రూ.4050 నుంచి రూ.7,020కి పెంచారు. నికర పెరుగుదల రూ.2,970. కాగా వార్షిక సగటు 7.3 శాతమే. ఎవరు రైతులకు మేలు చేసినట్లు? దీని అర్థం కాంగ్రెస్ రైతులను ఏదో ఉద్ధరించిందని చెప్పటం కాదు, పెరిగిన సాగు ఖర్చులతో పోలిస్తే అది కూడా తక్కువే. దానితో పోలిస్తే మంచి రోజులను తెచ్చి అమృత కాలంగా మార్చి రైతుల రాబడి రెట్టింపు చేస్తామన్న నరేంద్ర మోడీ పాలనలో మరింత దిగజారింది అని చెప్పేందుకే ఈ పోలిక. కనీస మద్దతు ధరలను పెంచితే దాని ప్రభావం బియ్యం, వస్త్రాలు-దుస్తుల ధరల పెరుగుదలకు దారి తీస్తుంది కదా అని ఎవరైనా వాదించవచ్చు. రైతులు గొంతెమ్మ కోరికలను కోరటం లేదు. సాగు గిట్టుబాటు కావాలి-వినియోగదారులకు సరసమైన ధరలకు అందుబాటులో ఉండాలి. పంటల సాగుకు అవసరమైన పెట్టుబడుల ధరలను స్థిరంగా ఉంచితే రైతులు కూడా మద్దతు ధరల పెంపుదలను అడగరు. అన్నింటికీ మించి ఎవరేమి చెప్పినా రైతు బతకాలి, సాగు సాగాలి. అందుకే కదా రైతుల రాబడిని రెట్టింపు చేస్తామని మోడీ సర్కార్ చెప్పింది. దాన్ని అమలు జరపాలనే కదా రైతులు అడుగుతోంది. ఎన్నికలు జరిగే సంవత్సరంలో ధరలను కాస్త ఎక్కువగా పెంచటం గతంలో కాంగ్రెస్ చేసింది. అదే జిమ్మిక్కు నరేంద్ర మోడీ కూడా కొనసాగిస్తున్నారు. ఉదాహరణకు 2014-15 నుంచి 2017-18వరకు మూడు సంవత్సరాల్లో ఏ గ్రేడ్ వరికి పెరిగింది మొత్తం రూ.190 మాత్రమే, సగటున ఏడాదికి రూ.63 మాత్రమే. అదే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని 2018-19లో పెంచిన మొత్తం రూ.180. తరువాత నాలుగు సంవత్సరాల్లో రూ.1,770 నుంచి 2022-23 వరకు రూ.2,060కి అంటే రూ.290, ఏడాదికి సగటున రూ.72.50 కాగా వచ్చే ఏడాది ఎన్నికల కారణంగా ఈసారి రూ.143 పెంచారు. ఎం.ఎస్ స్వామినాథన్ కమిషన్ చేసిన సిఫార్సులను పక్కన పెట్టి వార్షిక ద్రవ్యోల్బణ ప్రాతిపదికన నామమాత్రంగా పెంచుతున్నారు తప్ప సాగు ఖర్చులను పరిగణనలోకి తీసుకోవటం లేదు. మరోవైపు మార్కెట్లో గోధుమలు, బియ్యం ధరల పెరుగుదల కనీస మద్దతు ధరల కంటే ఎక్కువగా ఉంటున్నది. దీనికి కారణం ఏమిటో ఎవరూ చెప్పరు. ప్రతిదానికీ ఉక్రెయిన్ సంక్షోభం అని చెప్పి తప్పించుకుంటున్నారు. అది ప్రారంభంగాక ముందే మన దేశంలో ధరల పెరుగుదల మొదలైందన్నది చేదు నిజం. ప్రతి ఆరు నెలలకు ఒకసారి దానికి అనుగుణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కరవు భత్యం పెంచటమే దానికి తిరుగులేని నిదర్శనం. 2021 నవంబరు 19వ తేదీన నరేంద్రమోదీ దేశమంతటికీ క్షమాపణలు చెప్పి మూడు సాగు చట్టాలను వెనక్కు తీసుకున్నట్లు చెప్పారు. వాటిని అమలు జరిపితే రైతుల కష్టాలు తీరుస్తాయన్నారు. వాటిని రద్దు చేసిన తరువాత ఇంతవరకు వాటి బదులు కష్టాలు తీర్చే చర్యలేమీ తీసుకోలేదు. అంటే తాను చెప్పినట్లు వినలేదు గనుక రైతులకు ఒక పాఠం చెప్పాలని మోడీ నిర్ణయించుకున్నట్లు కనిపిస్తోంది. ప్రజా స్వామ్యానికి నిబద్దులై ఉండేవారి లక్షణం కాదిది. వెంటవెంటనే నిర్ణయాలు తీసుకోవటంలో తమకు తామే సాటి అని చెప్పుకొనే వారు సాగు చట్టాల రద్దు తరువాత ఐదు నెలలకు ఒక కమిటీని వేశారు. ఆ కమిటీ పరిధి ఏమిటి? ఏ అంశాలను అది పరిశీలిస్తుందో వివరించాలని రైతు ఉద్యమం నడిపిన సంయుక్త కిసాన్ మోర్చా కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తే సమాధానం లేదు. అందువలన ఆ కమిటీలో ఉండి చేసేదేమీ లేదు గనుక ప్రతినిధుల పేర్లను ప్రతిపాదించటం లేదని స్పష్టం చేసింది. ఈ కమిటీ చైర్మన్ ఎవరంటే రైతులు తిరస్కరించిన మూడు సాగు చట్టాలను రచించిన వ్యవసాయ శాఖ మాజీ కార్యదర్శి సంజరు అగర్వాల్. ఆ చట్టాలను ఎలా రూపొందించాలో సలహా ఇచ్చిన నీతి ఆయోగ్ సభ్యులు రమేష్ చాంద్. కనీస మద్దతు ధరలకు చట్టబద్దత కల్పించకూడదని చెప్పిన ఆర్థికవేత్తలను నిపుణుల పేరుతో చేర్చారు. ప్రభుత్వ ప్రతినిధులు సరేసరి, వీరుగాక రైతుల ఆందోళనను వ్యతిరేకించిన ఐదు సంఘపరివార్ సంఘాలకు చెందిన వారిని చేర్చారు. ఆందోళనకు నాయకత్వం వహించిన వారిని మూడు పేర్లు ఇవ్వాలని కోరారు. నూరు కాకుల్లో ఒక్క కోకిల మాదిరి ఈ ముగ్గురూ ఆ కమిటీలో ఉండి చేసేదేమీ ఉండదు. పోనీ వీరు లేకుండా ఇప్పటి వరకు కమిటీ చేసిందేమిటి అంటే నాలుగు ఉపసంఘాల ఏర్పాటు తప్ప మరేమీ లేదు. కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత ప్రతిపాదన ప్రస్తావన లేని కమిటీ ఇది. రైతుల రాబడి రెట్టింపుకు మూడు సాగు చట్టాలే ఆక్సిజన్ అని చెప్పారు. ఇంతవరకు వాటి బదులు ఏం చేస్తారో చెప్పలేదు. రైతులను నట్టేట ముంచినట్లేనా! మూడు సాగు చట్టాలను అమలు జరపకుండా 2022 నాటికి రైతుల రాబడిని రెట్టింపు చేయటం కుదరదని నీతి ఆయోగ్ సభ్యులు రమేష్ చాంద్ రైతుల ఆందోళన సమయంలో చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాలు అమలుకు అవసరమైన మేరకు చర్యలు కూడా తీసుకోలేదని అన్నారు. అసలు రాష్ట్రాలతో సంప్రదించకుండా సాగు చట్టాలను రుద్దారు. నీతిఆయోగ్ సిఫార్సులు చేయటం తప్ప వాటిని కేంద్రమే పట్టించుకోదు. తమ ప్రభుత్వం అమలు జరుపుతున్న స్కీములతో రైతుల రాబడి పెరుగుతున్నదని కేంద్ర ప్రభుత్వం నమ్మించ చూస్తున్నది. 2021లో పార్లమెంటు చర్చల్లో కేంద్ర ప్రభుత్వం ఇవిగో మా పథకాలంటూ 17తో ఒక జాబితాను అందించింది, వాటికి గాను రూ.17,540 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు చెప్పింది. 2020-21 సంవత్సరానికి గాను వాటికి కేటాయించిన బడ్జెట్‌లో మూడో వంతు అంటే రూ.5,787 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. వాటిలో మూడు పథకాలకైతే ఒక్క పైసా కూడా ఖర్చు లేదు. అంతే కాదు మొత్తం ఖర్చు చేసినప్పటికీ కేవలం పదిశాతం మంది రైతులకే ఈ పథకాలు అమలు అవుతాయని కూడా కేంద్రమే చెప్పింది. మోడీ సర్కార్ అమలు జరుపుతున్న పిఎం కిసాన్ పథకంలో ఏడాదికి ఆరువేల చొప్పున ఇస్తున్నది కేవలం 10.74 కోట్లు లేదా పది శాతం మంది రైతులకే. అంటే దీని ద్వారా కుటుంబానికి అదనపు రాబడి నెలకు రూ.500 మాత్రమే. 2022 నాటికి రైతుల రాబడిని రెట్టింపు చేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇటీవలి కాలంలో ఎక్కడా దాని గురించి మాట్లాడటం లేదు. 2016 ఏప్రిల్‌లో మంత్రులతో ఒక కమిటీని వేశారు. 2018 సెప్టెంబరులో అది ఒక నివేదికను ఇచ్చింది. దానిలో ఏడు అంశాలను పేర్కొన్నారు. 1. పంటల ఉత్పాదకత పెంపుదల, 2. పశువుల ఉత్పాదకత పెంపుదల, 3. వనరులను సమర్ధవంతంగా వినియోగించటం-ఉత్పత్తి ఖర్చు తగ్గింపు, 4. పంటల సాంద్రతను పెంచటం, 5. అధిక విలువనిచ్చే పంటల వైపు మళ్లింపు, 6. రైతుల పంటలకు గిట్టుబాటు ధర, 7. అదనంగా ఉన్న మానవ వనరులను వ్యవసాయేతర రంగాలకు మళ్లించటం. వీటిలో ఏ ఒక్క అంశంలోనైనా అప్పటి నుంచి ఇప్పటి వరకు సాధించిన అభివృద్ధి ఏమిటో ఎక్కడా మనకు కనిపించదు. కేంద్రం ప్రభుత్వం జూన్ ఏడున ప్రకటించిన మద్దతు ధరల్లో ఒక్కటంటే ఒక్క పంటకు కూడా స్వామినాథన్ కమిషన్ సూచించిన సి2 ప్లస్ 50 ప్రకారం ధరలను ప్రకటించటం లేదు. అఖిల భారత కిసాన్ సభ వంటి రైతు సంఘాలు కేంద్రం మోసాన్ని ఆధార సహితంగా నిరూపించాయి. ధాన్యానికి క్వింటాలకు రూ.2183, జొన్నకు రూ.3180, కందికి రూ.7000, పత్తికి రూ.6620 చొప్పున కేంద్రం ఎంఎస్‌పి ప్రకటించింది. కానీ సి2 ప్లస్ 50 పర్సెంట్ ప్రకారం ధాన్యానికి క్వింటాలుకు రూ.2866.5, జొన్నకు రూ.2833, కందికి రూ.8989.5, పత్తికి రూ.8679 ప్రకటించాలి. ఆ మేరకు రైతులు నష్టపోతున్నారు. రైతు వ్యవసాయ ఖర్చులు, ధరల కమిషన్ (సిఎసిపి) అంచనాల కంటే ఆంధ్రప్రదేశ్, బీహార్, కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర, పంజాబ్, తమిళనాడు, తెలంగాణ, పశ్చిమ బెంగాల్ వంటి చోట్ల పెట్టుబడులు అధికంగా ఉంటున్నాయి. జాతీయ సగటు కంటే అధికంగా ఎంఎస్‌పి ఇచ్చామంటున్నారు. ఎక్కువ ఖర్చు ఉన్న చోట రైతుల నష్టాన్ని ఎవరు భరించాలి? సాగు ఖర్చులో, రైతుల రాబడిలో ఒక రాష్ట్రానికి ఒక రాష్ట్రంతో పొసగదు. అందువలన సగటు లెక్క అనేది అశాస్త్రీయం. కొన్ని ప్రాంతాలకు ప్రత్యేక విధానాలను అమలు జరుపుతున్నట్లే సాగు ఖర్చు ఎక్కువగా ఉన్న చోట రైతును ఆ మేరకు ఆదుకోవాలి.

## విభ్రమ



పచ్చిబద్దల్లా పగిలిన పాదాలు
నల్లటి నలుపు
మరింకేం పోలిక అక్కర్లేదు
త్రీడీలో చూసినట్టు ఉబ్బిన ముఖాలు
భుజాల మీద వేళ్లాడుతూ
చర్మాన్ని చుట్టుకున్న శబ్దాల
చందమామలు

ఆ రసధ్వని వెనక ఉనికి మహాసముద్రం
సలవాద్రి గొంతులో పలికిన
దు:ఖపు వెలివేతల జీర కలిసిపోయిన
నిష్కల్మష సంగీతం ఎందుకు నన్ను
ముంచెత్తుతుంది!
ఆగిపోయిన ఊపిరిని
మళ్ళీ మళ్ళీ పోసి ఆశలు పూయిస్తుంది
అది మోహమూ కాదుబీ మాయా కాదు
నా పితరుల ముందు నిల్చోబెట్టేందుకు
నన్ను గతానికి మోసుకెళ్లే కలల పడవ

బిర్ర బిగుసుకున్న చర్మపు పలక మీద
చీకటిలో మునిగిన చేతులు
చిర్రా చిటికెనపుల్ల తగిలించగానే
సూర్య కిరణాలన్నీ నిప్పురవ్వలై
చిందిపడినట్టు
మెరుపొచ్చి కరచాలనం చేసినట్టు
ఊహించని తత్తరపాటు
ఒళ్ళు ఒళ్ళంతా నిట్ట నిలువునా నిలబడి
నాగుబామై ఆడుతుంది!

ఆ హెూరు చెవులకి తాకుతుంటే
భౌతికాభౌతికాల మజ్జన వేలాడుతూ
ఆకాశపు అంచుమీద నుంచి ఈ
ప్రపంచాన్ని చూస్తావు
ముఖంలో రంగులు మారిపోతూ
మారిపోతూ
నీలోకి నీ తాతో ముత్తాతో వచ్చి
ఆవహిస్తారు
మాటల్లేని తనంలో
మట్టి మీద పొర్లాడుతూ మహదానందం
పొందుతావు

ఇది సంప్రదాయానికి ఆవల జరిగే ఉత్సవం
నొసలు చిట్లించే ముఖాలకి అర్థంకాని
ఆనంద పరమావధి
మన్నుని మనసారా కౌగలించుకునే
మహద్భాగ్యం!

చావైనా , సంబరమైనా
మోత సాగే కొద్దీ
గుండెల్లో ఎక్కడో నరాల్ని చీల్చుకుని
గొంతుముడిలో చిక్కుబడ్డ పాటల
ముందటి సాకీ గుర్తుకుతెస్తుంది
ఎక్కడ ఆ చప్పుడు విన్నా
విలాప వాక్యాలన్నీ
వీపు మీదనే పలికించుకున్న
ప్రవక్తల రోదనలా వినబడుతున్నా
మళ్ళీ మళ్ళీ హత్తుకోవాలనిపిస్తుంది
నన్ను నేను దొరకబుచ్చుకుని
చిందు తొక్కాలనిపిస్తుంది !

– అనిల్ డ్యాని

## జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేసిన ప్రభు త్వవిప్ సామినేని ఉదయభాను





పెనుగంచిప్రోలు జూన్ 14 ప్రజాపాలన ప్రతినిధి మం డల పరిధిలోని మండల పాడు గ్రామంలో జిల్లా ప రిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభు త్వవిప్, జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ సభ్యు లు సామినేని ఉదయభాను పంపిణీ చేశారుఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద,మధ్య తరగతి విద్యార్థులకు జగనన్న వి ద్యా కానుక వరమని అన్నారు.పాఠశాలల పునః ప్రా రంభం సందర్భంగా మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యార్థులకు విద్యా కానుక కిట్లను అందించడం శుభపరిణామం అన్నారుఈ కిట్లలో పాఠ్యపుస్తకాలు ,నోట్ బుక్స్,వర్క్ బుక్స్,యూనిఫామ్ బూట్లు, సాక్సులు,బెల్టు,బ్యాగ్ తో పాటు ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ డిక్షనరీ ఈ కానుక లో అందించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గూడపాటి లావణ్య, జడ్పిటిసి వూట్ల నాగమణి,మాజీ ఎంపీపీ గూడపాటి శ్రీనివాస్,సీనియర్ నాయకులు వేల్పుల రవికుమార్ ,విద్యా కమిటీ చైర్మన్ నరాల మధుసూదన్ రెడ్డి, ప్రధా నోపాధ్యాయులు అజ్మీర్ సూరిబాబు,తదితర నా యకులు పాల్గొన్నారు.

## విజయవంతమైన తెలుగుదేశం పార్టీ మాదిగల ఆత్మీయ సదస్సు



పల్నాడు జిల్లా .నరసరావుపేట. జూన్ 13 ( ప్రజా పాలన ప్రతినిధి): తెలుగుదేశం పార్టీ విజయవాడలో నిర్వహించిన మాదిగల ఆత్మీయ సదస్సు విజయవంతం అయిందని తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్ట కిరణ్ అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మాదిగలకు చేసిన సంక్షేమం గురించి రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మాదిగలకు చేయవలసిన సంక్షేమ పథకాలను వివరించేందుకు విజయవాడలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మాదిగల ఆత్మీయ సదస్సును నిర్వహించారు ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ పోలీస్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య , రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎమ్మెస్ రాజు ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడు ముఖ్యఅతిథిగా మాదిగల ఆత్మీయ సదస్సు పాల్గొన్నారు. నరసరావుపేట ఇంచార్జ్ డాక్టర్ చదరవాడ అరవిందు బాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి నరసరావుపేట నుండి సుమారు 500 మంది మాదిగ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మాదిగల అభివృద్ధి తెలుగుదేశం పార్టీ వల్లే అవుతుందని అన్నారు మాదిగల అభివృద్ధికి చంద్రబాబు ఎన్నో సంక్షేమ పథకాలను అందించాలని ఈ సందర్భంగా తెలిపారు .ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ మాదిగ నాయకులు కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మహిళ శిశు చైతన్య ప్రచార కార్యక్రమంలో సర్పంచ్ వేల్పుల పద్మకుమారి



పెనుగంచిప్రోలు జూన్ 13ప్రజాపాలనప్రతినిధి గ్రా మంలో తూర్పుబజారున గల అంగన్ వాడి కేంద్రంలో మహిళ శిశు చైతన్య ప్రచార ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేజర్ గ్రామ పం చాయితీ సర్పంచ్ వేల్పుల పద్మకు మారి పాల్గొన్నారుఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్య మం త్రి వైస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో స్థానిక శాసన సభ్యులు ప్రభత్వ విప్ సామినేని ఉదయ భా ను .స్త్రీ శిశు సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేస్తున్నా రని తెలిపారు ప్రతి తల్లి ప్రతి బిడ్డ వైస్సార్ సంపూర్ణ పోషణ పథకాన్ని ఉపయోగించుకోవాలని తెలియజే సారు. ప్రయివేట్ స్కూల్స్ కు దీటుగా మన ప్రభుత్వ అంగన్ వాడి,మరియు ప్రభుత్వ పాఠశాలలు ఉన్నా యని ప్రతి తల్లి తండ్రులు ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చదివించాలి అని తెలియజేసారుఈ కార్యా క్రమములో వార్డు సభ్యురాలు గుజ్జర్లపూడిరాంబాయి అంగన్ వాడి టీచర్స్,ఆయాలు,ఎమ్.ఎల్.హెచ్.పి మ హిళ పోలీసులు, ఆశావర్కర్లు, గ్రామ ప్రజలు తదిత రులు పాల్గొన్నారు

## వ్యవసాయ రంగం నిలవాలి.. రైతు గెలవాలి: ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం




నరసరావుపేట: బిఆంధ్రప్రదేశ్ రైతు సంఘం,భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో వ్యవసాయ రంగం నిలవాలి రైతు గెలవాలి అనే నినాదంతో వ్యవసాయ రంగం వర్తమానం- భవిష్యత్తు పై మంగళవారం నాడు అఖిలపక్షాలతో కలిసి రైతు సంఘ నాయకులు,భారత కమ్యూనిస్టు పార్టీ నరసరావుపేట ఎస్ఎన్ కళాశాల ఆడిటోరియంలో చర్చ గోస్టి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ డా.చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ......జగన్మోహన్ రెడ్డి నాలుగేళ్ల పాలనలో వ్యవస్థలన్నీ అవస్థ పడుతున్నాయని ఇన్పుట్ సబ్సిడీలను ఎత్తి వేసి వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టివేశారని డా.చదలవాడ విమర్శించారు.జగన్మోహన్ రెడ్డిది రైతు వ్యతిరేక ప్రభుత్వమని వ్యాపారులతో కుమ్మక్కై సబ్సిడీలను ఎత్తి వేసి విత్తనాలు,ఎరువులు ధరలు పెంచి రైతులను దోచుకుంటున్నారని మండిపడ్డారు.రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించకుండా దళారీ వ్యవస్థతో చేతులు కలిపి రైతుల పండించిన పంటలకు కనీసం మద్దతు ధర లేకుండా రైతుల నోర్లు కొడుతున్నారని ఆరోపించారు. ఈ క్రాప్ నమోదు చేయకుండా అకాల వర్షంతో నష్టపోయిన పంటలకు నష్టపరిహారం అందకుండా రైతు ఆత్మహత్యలను జగన్ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు.దేశంలోనే రైతు ఆత్మహత్యల్లో ఆంధ్రప్రదేశ్ మూడో స్థానంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.సాగర్ కుడి కాలువ 126 కిలోమీటర్లు మేర పూడిక ఏర్పడి కలవర్టులు కొట్టుకుపోయాయని,కాలువలో చెట్లు పెరిగి రైతులకు కాలువ నీళ్లు అందడం లేదని ఈ విషయం పై ఇరిగేషన్ అధికారులు,ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,సీఎం జగన్ రెడ్డికి చలనం లేదని ఎన్నిసార్లు చెప్పినా దున్నపోతు మీద వర్షం పడినట్లు పట్టించుకోవడం లేదని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు,రైతు నాయకులు పాల్గొన్నారు.

## జగనన్న విద్యా దీవెన కిట్లు పంపిణీ



దాచేపల్లి ప్రజాపాలన న్యూస్..: పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం తంగెడ గ్రామంలోని పాఠశాలల్లో జగనన్న విద్యా దీవెన కిట్లను పంపిణీ చేసిన దాచేపల్లి జడ్పిటిసి మూలగుండ్ల ప్రకాష్ రెడ్డి ఈ సందర్భంగా ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఆంద్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాఠశాల విద్యార్థుల భవిష్యత్ కోసం అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, నాడు నేడు, గోరుముద్ద లాంటి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అటు పాఠశాలలు అభివృద్ధికి విద్యార్థులకు మెరుగైన విద్యతోపాటు పౌష్టికాహారాన్ని అందించేందుకు ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. అదే బాటలో గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి గురజాలను అభివృద్ధి పథంలో నడిపిస్తూ ముందుకు దూసుకు వెళ్తున్నారని దీనిలో భాగంగా ముఖ్యంగా పలనాడు ప్రజల ఆకాంక్షను నెరవేర్చే కార్యక్రమంలో భాగంగా పిడుగురాళ్ల పట్టణంలో మెడికల్ కళాశాల నిర్మాణం చక చక జరుగుతున్నాయని అన్నారు. అనంతరం విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల ఆత్మీయ సమ్మేళనానికి భారీగా తరలి వెళ్లి న టిడిపి మాదిగ నేతలు




కంచికచర్ల జూన్ 13 ప్రజాపాలన ప్రతినిధి టిడిపి జా తీయ నాయకులు తెలుగు రాష్ట్రాల మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళగిరి రా ష్ట్ర పార్టీ కార్యాలయం నందు మంగళవారం ఏర్పాటు చేసిన రాష్ట్ర మాదిగ ఆత్మీయ సమ్మేళనానికి నందిగా మ నియోజకవర్గమాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యఆ ధ్వర్యంలో భారీగా తరలి వెళ్లారు మాదిగ నేతలకు కంచికచర్ల జాతీయ రహదారిపైటిడిపి మండలపార్టీ అధ్యక్షులు కోగంటి బాబుజెండా ఊపి వారికి స్వాగ తం పలికారు ఈ కార్యక్రమంలో పల్లె కంటి రోశయ్య బుడ్డి సూర్య ప్రకాషతదితర మాదిగ నాయకులు పా ల్గొన్నారు.

## విద్యుత్ రంగంలో వేతనసవరణ అంశం ఒక కొలిక్కి వచ్చేనా..? వేతన సవరణ కోసం ఎదురు చూస్తున్న చిన్న ఉద్యోగులు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూన్ 13 (ప్రజాపాలన ప్రతినిధి): విద్యుత్ ఉద్యోగుల కు వేతన సవరణ చేయవలసిన గడువు 1-4-2022. ఐతే రాష్ట్ర ప్రభుత్వం ఈ విద్యుత్ రంగ సంస్థ లో పనిచేసే ఉద్యోగులకి సంబందించిన వేతనాలపై వన్ మాన్ కమిటీ పేరుతో విశ్రాంత ఐ. ఎ. యస్ అధికారి మన్మోహన్ సింగ్ ని నియమించి ఆ కమిటీ ఇచ్చిన రిపోర్ట్ ఆధారం గానే వేతన సవరణ ఉంటుంది అని దానికి సంబందించిన అంశాలతో కూడిన సమావేశం ఉద్యోగ సంఘాల తో చీఫ్ సెక్రటరీ అధ్యక్షతన జరిగింది. తదుపరి అన్ని యూనియన్లు వైస్సార్సీపీ విద్యుత్ కార్మిక విభాగం,తెలుగునాడు కార్మిక సంఘం, ఇరవై ఐదు అసోసియేషన్ లు రెండు అతి పెద్ద యూనియన్ లు కలిగిన విద్యుత్ జాయింట్ యాక్షన్ కమిటీ తో ఒక సమావేశం జరిగింది.ఐతే ఈ సమావేశాలు అన్ని కూడా మొక్కుబడి సమావేశాలు గా ఉన్నాయి అని క్రింది స్థాయి ఉద్యోగులు పేర్కొంటూ న్నారు.ఒక వైపు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గారు ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు తీర్చుతూ వారిచేత పాలాభిషేకాలు చేపించు కుటుంటుంటే కీలకమైన విద్యుత్ ఉద్యోగుల వేతన సవరణ అంశం పై ఎటువంటి పురోగతి లేదు.ముఖ్యంగా సగటు విద్యుత్ వాడకం దారునికి ఎప్పుడూ అందుబాటులో ఉండే క్రింది స్థాయి ఉద్యోగులు ఐన లైన్ మెన్, హెల్పర్, జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్ స్థాయి వారు వేతన సవరణ అంశం త్వరగా జరగాలి అని కోరుకుంటూ ఉన్నారు.వేతన సవరణ అంశం పొడిగింపు అనేది డిస్కమ్ లపై భవిష్యత్ లో భారం గా ఉంటుంది అని ఈ అంశానికి ఎంత త్వరగా ముగింపు పలికితే అంత మంచిది అని లేకపోతే వేతన సవరణ బకాయిలు అనేది విడతల వారీగా ఉంటుంది అని నిపుణులు పేర్కొటున్నారు.ఇప్పటికే వేతన సవరణ అనేది ఒక సంవత్సరకాలం లేటు ఐనది అని త్వరగా ఈ అంశానికి ముగింపు పలకాలి చిన్న చిన్న ఉద్యోగులు కోరుకుంటూ న్నారు.

## ప్రజలపై చంద్రబాబు కపట ప్రేమ: ఎమ్మెల్యే మొండి తోక జగన్ మోహన్ రావు



వీరులపాడు జూన్ 13 ప్రజాపాలన ప్రతినిధి: మండ లంలోని జమ్మవరం గ్రామంలో గడపగడపకు- మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారంశాస నసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ ప థకాలను వివరిస్తూ - ప్రజల సమస్యలను అడిగి తె లుసుకున్నారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమీపిస్తున్న కొద్ది చంద్రబాబు నాయుడు స రికొత్త డ్రామాలతో, గారడి మాటలతో ప్రజల ముందు కు వస్తున్నారు. ఉచితంగా సంక్షేమ పథకాలు ఇస్తే ప్ర జలు సోమరిపోతులవుతారని, పథకాలు అమలు చే స్తే రాష్ట్రం శ్రీలంక అవుతుందన్న చంద్రబాబు నాయు డు రేపు అధికారంలోకి రాగానే అవే సంక్షేమ పథకా లు అమలు చేస్తాననడం ఆయన ద్వంద వైఖరికి, మో సపు మాటలకు నిదర్శనమని తెలిపారు. నేడు ము ఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అ మలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజల్లో అపూర్వ ఆదరణ లభిస్తుందనిఅన్నారు చంద్రబాబుకు ఇవే చి వరి ఎన్నికలు కనుక ఎన్ని మోసపు వాగ్దానాలు అయి నా ఇస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారుఈ కార్యక్రమంలో ఎంపీపీ కోటేరు లక్ష్మీ ముత్తారెడ్డి, జడ్పిటిసి అమర్ల పూ డి కీర్తి సౌజన్య, సుజాత, శీలం భాస్కర్ రెడ్డి, మే చర్ల రమేష్, నాగేశ్వరరావు, సురేష్, తదితరులు పా ల్గొన్నారు

## మాదిగల ఆత్మీయ స మా వేశానికి తరలి వెళ్లిన కార్యకర్తలు

నందిగామ జూన్ 13 ప్రజాపాలన ప్రతినిధిమంగళగిరి జాతీయ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పా టు చేయబడిన తెలుగుదేశం




పార్టీ మాదిగల ఆత్మీ య సమావేశం కార్యక్రమమునకు మాజీ శాసనసభ్యు లు తంగిరాల సౌమ్య సహకారంతో నందిగామ ని యోజకవర్గం నుంచి తెలుగుదేశంపార్టీ మాదిగ నేత లు భారీగా తరలి వెళ్ళినారు.

## ప్రభుత్వ ఆసుపత్రి భవన సముదాయం ప్రారంభం

**ప్రారంభించిన మంత్రి విడుదల రజనీ, శాసనసభ్యులు కృష్ణప్రసాదు.**

**మైలవరంలో రూ. 3కోట్లతో సామాజిక ఆరోగ్య కేంద్రం ఆధునికీకరణ**

ఎన్టీఆర్ జిల్లా మైలవరం, ప్రజాపాలన ప్రతినిధి : మైలవరంలో రూ. 3కోట్ల వ్యయంతో ఎంతో ప్రతిష్టాత్మ కంగా ఆధునికరించి నిర్మిం చిన సామాజిక ఆరోగ్య కేంద్ర భవన సముదాయాన్ని ఏపీ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజనీ మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు మంగళవారం సాయంత్రం ప్రారంభించారు. 50 పడకల ఆసుపత్రిలోని వివిధ విభాగాలను



పరిశీలించారు. ఇక్కడ కిడ్నీ సంబంధిత వ్యాధులు చికిత్సలకు డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయాలని మంత్రి రజనీ కి శాసనసభ్యులు కృష్ణప్రసాదు గారు విజ్ఞప్తి చేయగా ఆమె సూత్రప్రాయంగా అంగీకరించారు. శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ పేదల కోసం ఆరోగ్య శ్రీ పథకాన్ని రూపొందించి అమలు చేసిన రాజన్న బిడ్డ మన సీఎం జగనన్న పేదల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ ఆసుపత్రులను అభివృద్ధి చేస్తున్నారని పేర్కొన్నారు. ఆసుపత్రికి నిధులు మంజూరు చేసిన మంత్రి విడుదల రజనీ కి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, వైద్య విధాన పరిషత్ కమిషనర్ వెంకటేశ్వరరావు పాల్గొని ప్రసంగించారు. ముందుగా దివంగత మహానేత రాజశేఖర్ రెడ్డి ప్రతిమకు పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవం



ఏర్పేడు: చిన్నారుల సామాజిక రక్షణ అనే నినాదంతో ప్రగతి సంస్థ. బాల బాలికలందరూ చదువుకునే వయసులోనే బాగా చదువుకోవాలని వారందరూ భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలని ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో పాపా నాయుడు పేట మరియు ఏర్పేడు జిల్లా ఉన్నత పాఠశాలలో చిన్నారుల సామాజిక రక్షణ అనే నినాదంతో అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఇందులో ముఖ్యంగా బాలబాలికలు చిన్నతనంలోనే పేదరికం వలన బాల కార్మికులుగా మిగిలిపోతున్నారని ప్రగతి సంస్థ ఏర్పేడు మండల కోఆర్డినేటర్ శిరీష విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులో పాపనాయుడుపేట ప్రధానోపాధ్యాయులు జై కుమార్ మాట్లాడుతూ నిరుపేదరికం వలన చిన్నతనంలోనే పిల్లలందరూ బాల కార్మికులకు మిగులుతున్నారని అలా కాకుండా మీరందరూ బాగా చదువుకోవాలని ఉపదేశించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాజేశ్వరి శివారెడ్డి వెంకటేష్ కోటేశ్వరి తదితరులు అందరు పాల్గొన్నారు.

# “ప్రపంచ రక్త దాత దినోత్సవాన్ని” పురస్కరించుకుని రక్తదానం చేసిన పాత్రికేయులు

## ఇతర రంగాల వ్యక్తుల కు సి.ఆర్. మీడియా అకాడమి సన్మానం



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి జూన్13 : రక్త దాన ప్రాముఖ్యత తెలిపేందుకు, రక్త దాతలను అభినందించేందుకు మీడియా అకాడమి తన వంతు బాధ్యతను నిర్వహిస్తోందని సి.ఆర్. మీడియా అకాడమి ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు అన్నారు. స్థానిక సి.ఆర్. మీడియా అకాడమి కార్యాలయంలో “ప్రపంచ రక్త దాత దినోత్సవాన్ని” పురస్కరించుకుని మంగళవారం ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో రక్తదానం చేసిన పాత్రికేయులు, ఇతర రంగాల వ్యక్తులను ఆయన సన్మానించారు. ముఖ్య మంత్రి వై.ఎస్. జగన్ మోహన రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్త దాన శిబిరంలో ఒకే రోజు 35 వేల యూనిట్లు రక్తదానం చేసిన వారందరికీ ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ ఆంధ్ర ప్రదేశ్ శాఖ కో ఆర్డినేటర్ బి.వి.ఎస్. కుమార్, విజయవాడ బ్లడ్ బ్యాంక్ డాక్టర్ డా. టి.వి. రమణా రావు లను చైర్మన్ శాలువాతో సత్కరించారు.రెడ్ క్రాస్ సొసైటీ ఆంధ్ర ప్రదేశ్ శాఖ బ్లడ్ బ్యాంక్స్, ప్రాజెక్ట్స్ కో ఆర్డినేటర్ బి.వి.ఎస్. కుమార్ మాట్లాడుతూ అత్యాధునిక బ్లడ్ బ్యాకులు కలిగిన రెడ్ క్రాస్ సొసైటీ సేకరించిన రక్తాన్ని ఎర్ర రక్తకణాలు, ప్లాజ్మా, ప్లేట్ లెట్స్ అనే మూడు భాగాలుగా విభజించి భద్ర పరుస్తోందన్నారు. తద్వారా, ఆపద లో వున్నముగ్గురికి వేలు చేకూర్చడం జరుగుతోందన్నారు. ఈ విధంగా రాష్ట్రం లోని 18 రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంకుల ద్వారా, గత యేడాది 97 వేల యూనిట్ల రక్తాన్ని ఉచితంగా ఆపదలో వున్న వారికి ఇవ్వడం జరిగిందన్నారు. ‘తలసేమియా’ అనే ప్రత్యేక వ్యాధితో బాధపడే చిన్నారులకు ప్రతి 3 నెలలకు ఒక సారి రక్త మార్పిడి చేయాలని, ఇటువంటి పిల్లల తల్లిదండ్రులకు,రెడ్ క్రాస్ సొసైటీ పూర్తి ఉచితంగానే రక్తం అందిస్తోందన్నారు. అవసరమైనపుడు రక్త దానం చేస్తామంటూ రాష్ట్రం లో ఒక లక్షా 20 వేల మంది ముందుకొచ్చారని ఆయన తెలిపారు. సమావేశంలో పాల్గొన్న వారితో “రక్త దాన ప్రతిజ్ఞ” ఆయన చేయించారు.విజయవాడ బ్లడ్ బ్యాంక్ వైద్య అధికారి,డా. టి.వి. రమణ రావు మాట్లాడుతూ 2023 సంవత్సర రక్త దాత దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రపంచ ఆరోగ్య సంస్థ “రక్తాన్ని ఇవ్వండి, ప్లాజ్మా దానం చేయండి, జీవితాన్ని పంచుకోండి” అనే నినాదాన్ని ఇచ్చిందన్నారు. తరచూ రక్తాన్ని ఇస్తే అనారోగ్యం పాలవుతారన్న అభిప్రాయం నిజం కాదన్నారు.ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి జి. ఆంజనేయులు మాట్లాడుతూ పలువురు పాత్రికేయులు రక్తదానం చేస్తూ సామాజిక సేవ చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.సి.ఆర్. మీడియా అకాడమి సెక్రెటరి ఎం. బాలగంగాధర తిలక్ మాట్లాడుతూ రక్తపు చుక్కలు దానం ఇస్తున్న అందరూ వేగు చుక్కలుగా సమాజం లో నిలిచిపోతారన్నారు. కేన్సర్ వ్యాధితో పోరాడి ప్రాణాలు కోల్పోయిన తమ బిడ్డ అనారోగ్య సమయం లో “రక్తం” విలువ తమకు అర్థమైందని ఆయన అన్నారు. తమ ఉద్యోగ విధుల నిర్వహణలో భాగంగా ఎన్నో సార్లు వైద్య శిబిరాలు, రక్త దాన శిబిరాలు నిర్వహించిన సంగతిని ఆయన గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అత్యధిక సార్లు రక్తదానం చేసిన పాత్రికేయులు . శ్రీ సింహాద్రి కృష్ణ ప్రసాద్, నాగాయలంక సాక్షి (43 సార్లు), మురళీకృష్ణ తిరుమాని, మచిలీపట్నం వార్త (71సార్లు). గరిక విజయ కుమార్, విజయవాడ ప్రజాశక్తి(16 సార్లు), .యు. కిరణ్ కుమార్ రెడ్డి గతంలో సాక్షి ,(25 సార్లు),లను చైర్మన్ సన్మానించారు. అత్యధిక సార్లు రక్తదానం చేసిన వ్యాపారస్తులు కె. అరుణ్ కుమార్, గుంటూరు(81 సార్లు),శ్రీ గాజుల రోహిత్, తాడేపల్లి(46 సార్లు) కె.ఏ.వి. సుధీర్, విజయవాడ(61 సార్లు) వ్యవసాయదారులుశ్రీ వరుచూరి చిన బాబు అవనిగడ్డ(55 సార్లు), స్వాయం ఉపాధి రంగం లో శ్రీ వున్నమాచర్ల రామకృష్ణ, గుడివాడ,(53 సార్లు), విజయవాడ రైల్వే సూపరింటెండెంట్ శ్రీ ఎం. రమేష్, విజయ వాడ(45 సార్లు), జిల్లా కోర్టులో పనిచేస్తోన్న బి. వంశీ కాంత రెడ్డి, గుంటూరు(35 సార్లు), లను చైర్మన్ సన్మానించారు. ఈ కార్యక్రమం లో చైర్మన్ ఓ.ఎస్.డి. ఎస్. శ్రీనివాస జీవన్, ఏ.ఓ. ఎం.ఎస్. ఎన్ మూర్తి, కంటెంట్ ఎడిటర్ కలమండ శరత్ బాబు, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీలో చేరిక అవాస్తవం

**ఎమ్మెల్యే ఏలూరి వెంటే నా పయనం: పోలూరు సర్పంచ్ మాబుసుభాని**



పర్చూరు, జూన్ 13, ప్రజాపాలన : వైసీపీలో చేరిక అవాస్తవమని, తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతున్నట్లు, ఎమ్మెల్యే ఏలూరి వెంటే నా పయనమని, పోలూరు సర్పంచ్ మాబు సుభాని పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన ప్రకటన విడుదల చేశారు. గ్రామంలో నెలకొన్న సమస్యల గురించి మాట్లాడేందుకు, వేరే పార్టీ నాయకుల వద్దకు యాదృచ్ఛికంగా వెళ్లినట్లు తెలిపారు. ఆ క్రమంలో అక్కడ నాయ కులు అత్యుత్సాహంతో, మెడలో కండువా వేశారని వివరించా రు. గ్రామ ప్రజల ఆశీస్సులతో, తెలుగుదేశం పార్టీ పక్షాన సర్పంచ్ ఎన్నిక య్యానని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నా గ్రామాభివృద్దే లక్ష్యంగా, ఎమ్మెల్యే ఏలూరి సారధ్యంలో పని చేస్తున్నానని వివరించారు. నా పయనం ఎమ్మెల్యే ఏలూరి వెంటేనని, పార్టీ వీడే ప్రసక్తే లేదన్నారు.ఎన్ని కష్టాలు వచ్చినా, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా, తెలుగుదేశం పార్టీలోనే ఉంటా నన్నారు.

## నూజివీడులో స్టేడియం, రింగ్ రోడ్డు లకు మహర్దశ



నూజివీడు, జూన్ 13 ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు పట్టణంలో స్టేడియం, రింగ్ రోడ్డు లకు మహర్దశ ఏర్పడనుందని త్వరలోనే వీటి నిర్మాణానికి టెండర్లు పిలవనున్నట్లు ఎమ్మెల్యే మేక వెంకట ప్రతాప్ అప్పారావు స్పష్టం చేశారు. నూజివీడు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ 1.40 కోట్ల రూపాయలతో తిరువూరు రోడ్డులోని డాక్టర్ ఎం ఆర్ అప్పారావు కాలనీ సమీపంలో గల స్టేడియం కు ఫెన్సింగ్, గ్రీనరీ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. మరో 25 కోట్ల రూపాయల వ్యయంతో రింగు రోడ్డు నిర్మాణానికి కూడా ప్రభుత్వం అధికారికంగా అనుమతించి నిధులు కేటాయించినట్లు వెల్లడించారు. అన్నవరం గ్రామం నుండి 4.3 కిలోమీటర్ల మేర ట్రిపుల్ ఐటీ వరకు రోడ్డు నిర్మాణాలకు ప్రభుత్వం అనుమతించిందని త్వరలో వీటన్నింటికీ టెండర్లు పిలవనున్నట్లు తెలిపారు. టెండర్ల ఖరారుతో పనులు నాణ్యత ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేయనున్నట్లు వివరించారు. అభివృద్ధి పనులు పూర్తి తో పట్టణానికి మహర్దశ ఏర్పడనుందన్నారు. ఈ సమావేశం లో మున్సిపల్ చైర్ పర్సన్ రామిశెట్టి త్రివేణి దుర్గ,వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, ఆర్ అండ్ బి జాన్ మోషే,విద్యుత్ ఏ డి వలివేటి దుర్గారావు పాల్గొన్నారు.

## అట్టల వినియోగం శ్రేయస్కరం

**వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ కావూరి రమణారెడ్డి**



చీరాల, జూన్ 13, ప్రజాపాలన : వేరుశనగ పంటను ఆశించు పురుగులు, దోమల నివారణకు పసుపుపచ్చ రంగు జిగురు అట్టలు శ్రేయ స్కరమని, తద్వారా రైతులు తక్కువ ఖర్చుతో అధిక పంట దిగుబడి సాధించవచ్చునని, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణా రెడ్డి అన్నారు. చీరాల మండలం, కావూరివారిపాలెం పంచాయితీలో, వేరుశనగ పంట పొలాలలో, ప్రకృతి వ్యవసాయం వారి సమన్వయంతో, రైతులకు అందజేసిన పసుపుపచ్చ జిగురు అట్టలను ముఖ్యఅతిథిగా హాజరైన ఛైర్మన్ రమణారెడ్డి పొలాలలో పాతారు. ఈ సందర్భంగా రమణా రెడ్డి మాట్లాడుతూ, వేరుశనగ పైరును ఆశించు దోమలు, తామర పురుగులు, పురుగు గుడ్లు పెట్టు కీటకాలు, ఈ అట్టల పైన వాలి చనిపోతా యన్నారు. క్రిమిసంహారక మందుల వాడకం తగ్గితే, రైతులకు ఖర్చు తగ్గుతుందని, పంట దిగుబడి పెరుగుతుందన్నారు. రైతులంతా ఈ పద్ధ తిని పాటించాలని సలహా ఇచ్చారు. ఈ అట్టలను ప్రకృతి వ్యవసాయ సభ్యులు తక్కువ రేటుకు అందిస్తారని, రైతులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని ఛైర్మన్ కోరారు. రైతుల సంక్షేమం కోసం, వైసిపి ప్రభుత్వం చేపడుతున్న పలు సంక్షేమ పథకాలను, కార్యక్రమాలను వివరించారు.రైతుల శ్రేయస్సు కోసం చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైసీపీ ఇన్చార్జ్ కరణం వెంకటేష్ లు చేస్తున్న కృషిని తెలి యజేశారు.కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డితో పాటు, ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఐసీఆర్పీలు కవిత, నిర్మల, రైతులు పాల్గొన్నారు.

## మార్టూరు టౌన్ మైనార్టీ సెల్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులుగా షేక్ కారుచోలనూర్ అహ్మద్, షేక్ నాగూర్ వలి

**నూతన కమిటీకి ఎమ్మెల్యే ఏలూరి శుభాకాంక్షలు**



మార్టూరు(పర్చూరు), జూన్ 13, ప్రజాపాలన : పర్చూరు నియోజకవర్గం,మార్టూరు టౌన్ తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్ష, ప్రధా న కార్యదర్శులుగా షేక్ కారుచోలనూర్ అహ్మద్, షేక్ నాగూర్ వలి లను ఎన్నుకు న్నట్లు, తెలుగుదేశం పార్టీ మార్టూరు మండల అధ్యక్షుడు తాటి నాగేశ్వరరావు తెలిపారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ అబ్దుల్ రజాక్ అధ్యక్ష తన జరిగిన సమావేశంలో,నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీని ఎమ్మెల్యే ఏలూరి



సాంబశివరావు ఆమోదించినట్లు తెలిపా రు. ఉపాధ్యక్షులుగా షేక్ రహమాన్,షేక్ కాలేషా, కార్యనిర్వాహక కార్యదర్శులుగా షేక్ యాసిన్, షేక్ మగ్బుల్ భాషా, చందోలు బాజీ, కార్య దర్శులుగా షేక్ అనిఫ్, షేక్ గడ్డం మౌలాలీ, పఠాన్ గర్నెపూడిమహాభాషా, కార్యవర్గసభ్యులు షేక్ అబ్దుల్‌రహమాన్, షేక్ ఖాదర్, షేక్ కలాం, మునిపల్లి సిలార్, షేక్ జానీ, షేక్ మస్తాన్, షేక్ కరిముల్లా, షేక్ వలీ, షేక్ మునాఫ్, షేక్ ఫారూక్, షేక్ మౌలాలీ, పఠాన్ గర్నెపూడి మీరా వలీ, చెరుకూరి సుభాని, షేక్ పొన్నూరు సుభానీ లు ఉన్నారు. నూతన కమిటీ సభ్యులకు, ఎమ్మెల్యే ఏలూరి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ అభివృద్దే లక్ష్యంగా, ప్రతి ఒక్కరు పని చేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమన్నారు. పార్టీ పూర్వవైభవమే లక్ష్యంగా, ప్రతి ఒక్కరు పని చేయాలని సూచించారు.

## నరసరావుపేట పార్లమెంట్ తెలుగు రైతు కార్యదర్శిగా దుగ్గెంపూడి వీరాంజనేయులు నియామకం



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూన్ 13 (ప్రజాపాలన ప్రతినిధి): నరసరావుపేట పార్లమెంట్ నూతన తెలుగు రైతు కార్యదర్శిగా దుగ్గెంపూడి వీరాంజనేయులను నియమిస్తూ....నియోజకవర్గ కార్యాలయం సోమవారం నాడు ఉత్తర్వులు జారి చేసింది. నరసరావుపేట తెలుగు రైతు కార్యదర్శిగా దుగ్గెంపూడి వీరాంజనేయులును నియమించాలని డా??అరవింద బాబు జిల్లా పార్టీ అధ్యక్షులు జివిఎస్ ఆంజనేయులుకి సిఫారసులు పంపి అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతగా వీరాంజనేయులు డా.చదలవాడ అరవింద బాబుని శాలువాతో సన్మానించారు. కష్టపడి పని చేసి తెలుగుదేశం పార్టీలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని డా.చదలవాడ కేక్ పెట్టి వీరాంజనేయులును ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రవిళ్ళ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏర్పేడు మండల తశీల్దార్ గా ద్వారక నాథ్ రెడ్డి



ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి : ఏర్పేడు మండల తశీల్దార్ గా ద్వారక నాథ్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు ఇయన కేవీబీ పురం నుండి బదిలీ పై ఏర్పేడు మండలం కు వచ్చారు ఏర్పెడు మండలంలో బాధ్యతలు నిర్వహిస్తున్న ఉదయ్ సంతోష్ కలెక్టర్ ఆఫీస్ కి బదిలీ అయ్యారు

## ఏర్పేడులో పారిశుధ్యం అమలుకు ప్రతి ఒక్కరు సహకరించండి: వరవ కాలవ శుభ్రం చేసే పనుల్లో సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు నల్లపాలెం శివయ్య.



ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి: ఏర్పేడు గ్రామపంచాయతీలో పారిశుధ్యం పనులకు ప్రతి ఒక్కరు సహకరించాలి అని చెత్త ఎక్కడపడితే అక్కడ పడవేయకుండా పరిశుభ్రత కోసం సహకరించాలి అని సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు నల్లపాలెం శివయ్య కోరారు ఏర్పేడు చెరువు నుంచి వెళ్లే వరవ కాలువ పోలీస్ స్టేషన్ ఎదురుగా చెత్త చెదారంతో నిండిపోయింది. దీంతోపాటు కాలువలో మురుగునీరు నిల్వ ఉండటంతో దోమల బెడద పెరిగే అవకాశం ఉన్నందువల్ల కాలువలో మురుగునీరును వెలుపలకు తోడే పనులను శివయ్య మంగళవారం నాడు ప్రారంభించారు. వరవ కాలువలోని మురుగునీటిని ఆయిల్ ఇంజన్ ద్వారా వెలుపలకు పంపారు. ఇన్చార్జి పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం, వైఎస్ఆర్సిపి నాయకులు నల్ల పాలెం పవన్ కుమార్ రెడ్డి, నల్ల పాలెం సుబ్రహ్మణ్యం రెడ్డి ,షణ్ముఖ సుందరం రెడ్డి, హేమాద్రి రెడ్డి, కాయం సుబ్రహ్మణ్యం రెడ్డి, తదితరులు శివయ్య వెంట ఉన్నారు.

## భారత్ బచావో కరపత్రాల ఆవిష్కరణ




చీరాల, జూన్ 13, ప్రజాపాలన : ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా, దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని,కానీ నేటికీ స్వాతంత్ర్య ఫలాలు, దేశ ప్రజలకు పూర్తిస్థాయిలో అందలేదని, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బత్తుల శామ్యూల్ అన్నారు. మంగళవారం చీరాల ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో, భారత్ బచావో కరపత్రాలను ఆవిష్కరించి,16తేది బాపట్ల అంబేద్కర్ భవన్ వద్ద జరిగే, జిల్లా సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పలువురు నాయకులు మాట్లాడుతూ, దేశంలో బిజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న, ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలు తిప్పికొట్టాలని, బీజేపీ ప్రభుత్వం పదేళ్ల పాలన పూర్తవుతున్నా, దేశానికి జరిగిన మేలు ఒక్కటి కూడా లేదని అన్నారు. నేటికి దేశ ప్రజలు ఆకలితో అలమటిస్తున్న పరిస్థితులు ఉన్నాయని, స్వాతంత్ర్య ఫలాలు అట్టడుగుస్థాయికి అందలేదని అన్నారు. బీజేపి పాలన లో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటి, ప్రజల జీవన ప్రమాణాలు అట్టడుగుకి పడి పోయాయని, దేశంలో నిరుద్యోగం, పేదరికం, అసమానతలు, అభద్రతా భావం, అశాంతి తీవ్రంగా పెరిగి పోయాయన్నారు. క్రైస్తవులు, ముస్లింలపై దాడులు, దళితులపై హత్యలు,అత్యా చారాలు పెరిగిపోయాన్నారు.కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బత్తుల శ్యా మ్యూల్, చేనేత జన సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు నాయ కులు మాచర్ల మోహన్‌రావు, బీసీ ఫెడరేషన్ నాయకులు ఊటుకూరి వెంకటేశ్వర్లు, సీపీఐ సీనియర్ నాయకులు మేడా వెంకట్రావు, దుడ్డు విజయసుం దర్ తదితరులు పాల్గొన్నారు.



కాలంలో పాము కాటుకు గురై మరణించిన కానిస్టేబుల్ పవన్ కుటుంబానికి 91000 రూపా యల ఆర్ధిక సహాయం అందించిన 2018 బ్యాచ్ ఎస్సై లు


దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
దక్షిణ మధ్య రైల్వే యొక్క టెండర్ ప్రకటనల వివరములు మా వెబ్సైట్: www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

ఇ-టెండరు కోరుతూ ప్రకటన (http://ireps.gov.in ద్వారా) PUB/0618

భారత రాష్ట్రపతి తరపున చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (కన్‌స్ట్రక్షన్) దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు దిగువ తెలిపిన పనుల కొరకు సింగిల్ ప్యాకెట్ టెండరింగ్ విధానములో ఇ-టెండర్ కోరుతున్నారు.

క్ర.సం.1, NIT No.Tender No. 01-2023-2024-E-GS-CN-GTL, పని పేరు : Tender No. 01-2023-2024-E-GS-CN-GTL, ఎలక్ట్రికల్ కన్‌స్ట్రక్షన్/GTL గుంతకల్ డివిజన్ : విద్యుద్దీకరణ ప్రాజెక్ట్‌తో గుంటూర్-గుంతకల్ డబ్లింగ్‌లో భాగంగా మల్కాపురం-డోన్ సెక్షన్ మధ్య వివిధ ప్రదేశాల వద్ద (11 kV OH ప్యారలల్ లైన్స్ షిఫ్టింగ్ యొక్క 15 స్పాన్స్‌తో 11 kV HT PLC యొక్క 02 నెం.లు) ప్రస్తుతమున్న పవర్ లైన్ క్రాసింగ్స్ షిఫ్టింగ్/ మార్పుతో MLK-DHNE సెక్షన్ మధ్యన ఐబి హట్ కోసం విద్యుత్ ఏర్పాట్లు మరియు సబ్‌మెర్సిబుల్ పంప్స్, కంట్రోల్ ప్యానెల్ మరియు ట్రాన్స్ ఫార్మర్‌తో పంప్ హౌస్ ప్రతిపాదిత షిఫ్టింగ్ కొరకు విద్యుత్ ఏర్పాట్లు చేయుట (401.47 కి.మీ.) - విద్యుత్ ఏర్పాట్లు. **వివరములు : అంచనా వ్యయం :** రూ.77,24,858.10/-, **బయానా :** రూ.1,54,500.00/-, **టెండరు డాక్యుమెంట్ ధర :** లేదు, **పూర్తి చేయాల్సిన కాలం :** 06 (ఆరు) నెలలు, **ముగింపు తేది :** 30.06.2023న 15.00 గంటలకు.

1. బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరముల కొరకు వెబ్‌సైట్ : http://ireps.gov.in కు లాగిన్ కావలెను.
2. బయానా చెల్లింపును IREPS లో ఆన్‌లైన్‌లో లభించే నెట్ బ్యాంకింగ్/ పేమెంట్ గేట్ వే సదుపాయాల ద్వారా మాత్రమే చేయవలెను.
3. టెండరుదారు తమ ఆఫర్లను ఆన్‌లైన్‌లో టెండరు దాఖలు కాలంలో చేయవలెను. అది టెండరు ముగింపు తేదికి 15 రోజుల ముందుంటుంది.
4. టెండరుదారులు టెండరు దాఖలు/ ప్రారంభ తేది వరకు ఏవేని సవరణలు (ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడుతాయి) కొరకు చూడవలెను.

డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (కన్‌స్ట్రక్షన్), సికింద్రాబాద్

ఇ-టెండరు ప్రకటన నెం.16-Dy. CE-GS-GNT, తేది : 10.06.2023 PUB/0619

దిగువ సంతకందారు దిగువ తెలిపిన పనుల కొరకు ఇ-టెండర్ కోరుతున్నారు. ఎ) క్ర.సం.1 & 2 03.07.2023న 15.30 గంటలకు తెరువబడును. బి) క్ర.సం.3 26.06.2023న 15.30 గంటలకు తెరువబడును.

**క్ర.సం.1 టెండరు ఐడి :** 40, **సెక్షన్ :** Dy.CE/GS/GNT, **పని వివరణ :** అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ క్రింద గుంటూరు డివిజన్‌లో నంద్యాల & గిద్దలూరు (2 స్టేషన్లు) యొక్క స్టేషన్ సర్క్యులేటింగ్ ఏరియాలు, స్టేషన్ అప్రోచ్‌లకు అభివృద్ధి పనులు. **సుమారు విలువ** రూ.89491625.92, **బయానా** రూ.597500.00.

**క్ర.సం.2 టెండరు ఐడి :** 41, **సెక్షన్ :** Dy.CE/GS/GNT, **పని వివరణ :** అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ క్రింద గుంటూరు డివిజన్‌లో కంభం & మార్కాపూర్ (2 స్టేషన్లు) యొక్క స్టేషన్ సర్క్యులేటింగ్ ఏరియాలు, స్టేషన్ అప్రోచ్‌లకు అభివృద్ధి పనులు. **సుమారు విలువ** రూ. 89204745.92, **బయానా** రూ. 596000.00

**క్ర.సం.3 టెండరు ఐడి :** 42, **సెక్షన్ :** Dy.CE/GS/GNT, **పని వివరణ :** GNT డివిజన్‌లో అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ క్రింద రైల్వే స్టేషన్లు (RAL-2, PGRL-2, & VKN-2) వద్ద ప్యాసింజర్ లిఫ్టులు 6 నెంబర్లు ఏర్పాటు చేయుట. **సుమారు విలువ** రూ. 16040367.43, **బయానా** రూ. 230200.00.

1. ఇ-బిడ్స్ ఆన్‌లైన్ దాఖలు కొరకు ఆఖరి తేది పైన తెలిపిన క్ర.సం.1 & 2 కొరకు తేది : 03.07.2023న 15.30 గంటల వరకు మరియు క్ర.సం.3 కొరకు 26.06.2023న 15.30 గంటల వరకు, వివరమైన సమాచారం కొరకు వెబ్‌సైట్ :www.ireps.gov.in కు లాగాన్ కాగలరు.
2. ఏదేని తదుపరి సమాచారం/ సవరణ ఇ-పోర్టల్ www.ireps.gov.in ద్వారా తెలియజేయబడుతుంది.

డిప్యూటీ చీఫ్ ఇంజనీర్, గతిశక్తి గుంటూరు

నెం.Dy. CEE-GS-BZA-12-2023-24, తేది :08.06.2023 PUB/0621

(ireps.gov.in ద్వారా)
భారత రాష్ట్రపతి తరపున డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, గతిశక్తి, దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ వారు దిగువ తెలిపిన పనుల కొరకు ఓపెన్ టెండరు/ సింగిల్ ప్యాకెట్ టెండరింగ్ విధానములో ఇ-టెండరు కోరుతున్నారు.

**క్ర.సం.1 టెండరు నెం.**BZA-GSU-Elec-12-2023-24 తేది : 08.06.2023, **పని వివరణ :** BZA డివిజన్ - గతిశక్తి యూనిట్-విజయవాడ డివిజన్, గతిశక్తి యూనిట్ యొక్క ప్రాజెక్ట్‌ల కొరకు ప్రాజెక్ట్ సూపర్‌విజన్ సర్వీస్ (PSS). **టెండరు విలువ (రూ.):** 14835132.18, **బయానా (రూ.):** 224200.00, **పూర్తి చేయాల్సిన కాలం :** 270 రోజులు, **టెండరు ఫారం ధర** రూ. లేదు, **ముగింపు తేది & సమయం :** 10.07.2023న 15.00 గం.లకు.

1. బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరముల కొరకు వెబ్‌సైట్ : https://ireps.gov.in కు లాగిన్ కావలెను.
2. బయానా మరియు టెండరు డాక్యుమెంట్ ధర చెల్లింపును IREPS లో ఆన్‌లైన్‌లో లభించే నెట్ బ్యాంకింగ్/ పేమెంట్ గేట్ వే సదుపాయాల ద్వారా మాత్రమే చెల్లించవలెను.
3. టెండరుదారులు తమ ఆఫర్లను ఆన్‌లైన్‌లో టెండరు దాఖలు/ బిడ్డింగ్ కాలంలో దాఖలు చేయవలెను. అది టెండరు ముగింపు తేదికి 15 రోజుల ముందుంటుంది.
4. టెండరుదారులు టెండరు దాఖలు / బిడ్డింగ్ కాలం ప్రారంభ తేది వరకు ఏవేని సవరణలు (ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడుతాయి) కొరకు చూడవలెను.

డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, గతిశక్తి, విజయవాడ
A0880

తదుపరిగా టెండరు షరతులు/ వివరములు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైట్ : http://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద దర్శించవలసిందిగా కోరడమైనది.


## విద్యార్థుల కోసం ఆలోచించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి: ఎమ్మెల్సీ రుహుల్లా

విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: అజిత్ సింగ్ నగర్ ఎంకే బేగ్ స్కూల్ నందు రేపు జగనన్న కిట్లు విద్యార్థులకు పంపిణీ చేస్తున్నారు. ఈ సందర్భంగా జగనన్న కిట్లను ఎమ్మెల్సీ రుహుల్లా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రుహుల్లా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గతంలో ఎన్నడూ లేని విధంగా విద్యాశాఖ పై ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. గతంలో విద్యాశాఖ పై ఏ ముఖ్యమంత్రి ఎంత దృష్టి పెట్టలేదు. తెలుగు మీడియం కాస్త ఉన్న విద్యాలయాలను, ఇంగ్లీష్ మీడియం విద్యాలయాలుగా మార్చిన ఘనత సీఎం జగన్ కే దక్కిందన్నారు.

## శ్రీకృష్ణదేవరాయులు విగ్రహాన్ని ప్రజల సందర్శనార్థం ఏర్పాటు చేయాలి



అమరావతి ప్రజాపాలన ప్రతినిధి: స్టేట్,తిరుపతిలో YSRCP రూలింగ్ గవర్నమెంట్ MLA కరుణాకర్ రెడ్డి గారు మరియు,ఇతరసంబంధిత పెద్దలురాజాశ్రీ క్రిష్ణ దేవరాయల్ విగ్రహాన్ని,4 సంవత్సరాలుగా తిరుపతి మున్సిపల్ పార్కులో మూల కాకుండా,ఇప్పటికైనాప్రజలు అందరు సందర్శనార్థం మొదటి నుంచి వున్న లీలమహల్ సెంటర్ లోనో లేక తిరుపతి లోని ఏదయినా నాలుగు రోడ్ల జంక్షన్ లో ఒక వారం లోపల ప్రతిష్టించాలని కోరుతున్నాము. అప్పుడు బ్రిడ్జ్ నిర్మాణం కారణం అన్నారు. ఇప్పుడు ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయ్యి కూడా ఒక్క సంవత్సరం దాటి పోయింది.అయినా ఒకప్పటి దక్షిణ భారత దేశ రాజు శ్రీ క్రిష్ణ దేవ రాయలు వారిని అక్కడే ఉంచటం చాలా దౌర్భాగ్యం.ఇప్పటికీ నేనుఎన్నో సార్లు3 నెలలుగా దీని మీద, వాట్సాప్ గ్రూప్లలో సందేశాలు,సోషల్ మీడియా, ఫేస్బుక్ ద్వారా రూలింగ్ గవర్నమెంట్ MLA గారికి /AP CM గారికి కూడా తెలియ పరచాము.తిరుపతి లో జనసేన పార్టీ నాయకులు కూడా ప్రెస్ వేదికగా కూడా చెప్పారు. ఐనా కూడా రాజా శ్రీ కృష్ణదేవరాయలు వారి విగ్రహాన్ని అక్కడ నుంచి నాలుగు రోడ్లు జంక్షన్ లోకి మార్చలేదు. చాలా మంది దివంగత రాజకీయనాయకుల ల విగ్రహాలు కు స్థలం వుంది. కానీ మన రాయాలువారి విగ్రహానికి మాత్రమే తిరుపతి లో జాగా లేదు.ఇదీ మా కాపు / బలిజ / తెలగ / ఒంటరి మొదలగు అన్ని జాతుల వారి మనోభావాలను, మా ఆత్మభిమానాన్ని దెబ్బతీస్తుంది.మీరు కావాలని భారత దేశ రాజుఐన శ్రీ క్రిష్ణ దేవరాయల్ చక్రవర్తి వారికి,తగిన గుర్తింపు ఇవ్వకుండా కనుమరుగ య్యేటట్లు చేస్తుంటే,ఇక తప్పని పరిస్థితి లలో, గౌరవ పోలీస్ శాఖ వారి పర్మిషన్ తీసుకుని తిరుపతి లో ఆమరణ నిరాహారదీక్షకు కూర్చోవటానికి మేము సిద్ధపడుతాము

# దివ్యాంగుల జిల్లా కమిటీ సమావేశం



విజయవాడప్రజాపాలన ప్రతినిధి: దివ్యాంగులు పరిరక్షణ సేవా సమితి ఆధ్వర్యంలో విజయనగరం జిల్లా సిమ్స్ బాప్టిస్ట్ చర్చ్ లో దివ్యాంగుల జిల్లా కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో దివ్యాంగుల పరిరక్షణ సేవా సమితి జిల్లా అధ్యక్షులు ఎన్.జేసుదాసు గారు మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు గౌరవ శ్రీ కె.చంద్రశేఖర రావు దివ్యాంగుల పెన్షన్లు రూ.1000/- పెంచుతూ జులై నెల నుంచి రూ.4116/- మంజూరు చేయడానికి ముందుకు రావడం చాలా సంతోషకరంగా ఉంది. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవ శ్రీ వై.యస్ జగన్మోహన్ రెడ్డి గారు అనేక సంక్షేమ కార్యక్రమాలను నూతనంగా ప్రారంభించిన మనసున్న వ్యక్తి కాబట్టి దివ్యాంగుల విషయంలో కూడా మంచి మనసు కలిగి రూ.5000/- పెంచే విధానంలో ప్రభుత్వం ముందడుగులు వేయాలని, దివ్యాంగుల ప్రోత్సాహ బహుమతి ప్రభుత్వం రూ.1,50,000 కళ్యాణమస్తు పథకం కింద ముందుకు రావడం జరిగింది కానీ ఈ పథకం విద్యార్హత లేకపోవడం వలన పొందుకోలేకపోతున్నారు. ప్రభుత్వం ఈ విషయాన్ని గుర్తించి దివ్యాంగుల వివాహ ప్రోత్సాహ బహుమతి పథకంలో పదవ తరగతి విద్యార్హత మినహాయించి పెళ్లి చేసుకున్న దివ్యాంగులందరికీ ఈ పథకం వర్తించే విధానంలో ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. 2020 జూన్ నెల నుంచి క్రమంగా పెన్షన్లు తొలగించే విధానంలో ప్రభుత్వం ముందడుగులు వేసింది. కాబట్టి సిక్స్ స్టెప్ వాల్టేషన్లో ఏ ఇంకా ఇతర కారణాలు చూపకుండా సదరం సర్టిఫికెట్ ఆధారం చేసుకుని పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేయడం చేశారు ఈ కార్యక్రమంలో పిడబ్ల్యుడి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కానూరు శంకర్రావు, దివ్యాంగుల పరిరక్షణ సేవా సమితి జిల్లా కమిటీ సభ్యులు పి గౌరి నాయుడు, దువ్వ చిన్న, జె. రామారావు ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## ఘనంగా కనకదుర్గమ్మ ఆలయ 38వ వార్షికోత్సవ వేడుకలు



డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ప్రజాపాలన ప్రతినిధి: రావులపాలెం. ఘనంగా జరిగిన కనకదుర్గమ్మ ఆలయ వార్షికోత్సవ వేడుకలు అమ్మవార్లకు నిర్వహించిన ప్రత్యేక పూజలు మండలం పరిధిలోని ఈతకోట గ్రామంలో జాతీయ రహదారి చెంతన కొత్త సెంటర్ నందు కొలువై ఉన్న కనకదుర్గమ్మ ఆలయం 38వ వార్షికోత్సవ మహోత్సవాన్ని మంగళవారం నాడు ఘనంగా నిర్వహించారు ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో అర్చకులు ఖండవిల్లి శ్రీనివాసాచార్యులు. నాని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు దుర్గాదేవి. దుర్గామాతలకు మహిళలు చలివిడి వడపప్పు పానకాలను సమర్పించి దర్శించుకున్నారు భక్తులు కలి శ్రీనివాస్ దంపతులు ఆలయంలో పూజలు చేసి వెండి కిరీటాన్ని అమ్మవారికి అలంకరించి ఆలయ కమిటీకి అందజేసి మొక్కులు తీర్చుకున్నారు రావులపాలెం ఎస్సై ఎం వెంకటరమణ .గ్రామ కమిటీ అధ్యక్షుడు గంధ్రోతు సత్తిబాబు ఆలయానికి విచ్చేసి అమ్మవార్లను దర్శించుకుని ప్రసాదం స్వీకరించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వెలిగట్ల రామకృష్ణ,యర్రంశెట్టి నాగేశ్వరరావు(బుజ్జి),జనిపిరెడ్డి గోవిందు,యర్రంశెట్టి కాళీకృష్ణ, బోరుసు సుబ్రహ్మణ్యం, యర్రంశెట్టి రాము,వత్సవాయి బాబీరాజు,నాగిరెడ్డి దుర్గారావు, మాధవరపు సాయి,కోయిల వెంకటకృష్ణ,యర్రంశెట్టి సతీష్ బాబు, కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు

## రైతులకి నాలుగు సంవత్సరాలయినా.. తిరిగి ఇవ్వని డబ్బులు.. మీకు దిక్కున చోటు చెప్పుకోమంటున్న వ్యాపారస్తుడు



రైల్వేకోడూరు :ప్రజాపాలన ప్రతినిధి: అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం అద్దిపల్లి గ్రామానికి చెందిన అద్దిపల్లె వెంకటేశ్వరరాజు అనే వ్యక్తి బొప్పాయి వ్యాపారం చేస్తూ దాదాపు 40 మందికి పైనే డబ్బులు ఎగవేసి మీకు దిక్కున చోట చెప్పుకోమంటు కాలర్ ఎగరేసి తిరుగుతున్నాడు ఆయనను డబ్బులు అడిగినందుకు గాను తిరిగి మా పైనే కేసు పెట్టారు ఇందుకు కారణమైన రైతులు తిరగబడుతూ నాలుగు సంవత్సరాల నుంచి కాలయాపన చేస్తూ వారి మీదనే తిరిగి కంప్లైంట్ ఇస్తూ వారిని నానా ఇబ్బందులకు గురి చేస్తున్నాడు అంతేకాకుండా ఆయనకి చాలామంది పోలీసు అధికారులు మరియు రాజకీయ నాయకులు అండగా ఉన్నారని ఒక్క రూపాయి కూడా డబ్బులు కట్టనని తెగేసి చెబుతున్నాడు దీని అంతటికి కారణం స్థానికంగా ఉన్న ఎవరు రైతులకు అండగా నిలవకపోవడం కంప్లైంట్ ఇచ్చిన చాలా విడ్డూరంగా ఉందని ప్రజలు వాపోతున్నారు. సంవత్సరమంతా కాయ కష్టం చేసి పంట చేతికి వస్తుందో రాదు తెలియక రైతు పొట్ట చేత పట్టుకుని వ్యవసాయం చేస్తూ గిట్టుబాటు ధర లేక రైతులు ఇలాంటి వ్యాపారస్తుల్ని చూస్తూ వ్యవసాయం ఎలా చేయాలని దిక్కుతోచక రైతులకు న్యాయం చేయాలని ఆదివారం రైతులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై మోహన్ గౌడ్ గారికి కంప్లైంట్ ఇవ్వడం జరిగింది వారిమీద చర్యలు తీసుకోవాలని కోరారు

## రాహుల్ గాంధీ పర్యటనలో పాల్గొని విజయవాడకు విచ్చేసిన పీసీసీ అధ్యక్షుడును కలిసిన.. షేక్ నాగూర్..




ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ సెంట్రల్ విజయవాడ ఇండియన్ ఓవరిసేన్ కాంగ్రెస్ న్యూయార్క్.న్యూ జెర్సీ.అమెరికా లో ప్రవాస భారతీయులు అగ్రనేత రాహుల్ గాంధీతో ముఖ ముఖి కార్యక్రమము లో ఏపీ నుండి సమన్వయ కర్తగా పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు రాహుల్ గాంధీ తోపాటు అమెరికా వెళ్లటం జరిగింది గత నెల 27న ఎపినుండి అమెరికా వెళ్ళిన గిడుగు రుద్రరాజు ఈనెల 11న ఇండియాకు రావటం జరిగింది..ఈనెల 13న విజయవాడలో వున్న పీసీసీ ప్రధాన కార్యాలయం ఆంధ్ర రత్న భవన్ అమరావతి రాజధాని విజయవాడకు విచ్చేసిన గిడుగు రుద్రరాజు కు పశ్చిమ నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ మైనార్టీ నాయకులు షేక్ నాగూర్ శాలువా కప్పి ఘనసత్కరం చేశారు.. ఈ కార్యక్రమములో మాజీ వక్ఫ్ బోర్డ్ సీ. ఈ. ఓ సయ్యద్ షబ్బర్ బాషా. పలువురు మైనార్టీ నేతలు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ సోనియమ్మ ఆశీస్సులతో మన దేశ్ కి నేత రాహుల్ గాంధీ సారథ్యంలో 130 సంవత్సరాలు చరిత్ర కలిగినటువంటి మన కాంగ్రెస్ పార్టీ కి మళ్లీ భారతదేశంలో పూర్వ వైభవం వచ్చే విధంగా రాహుల్ గాంధీ కృషి చేస్తున్నారని అలాగే దేశ రాష్ట్ర ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరుగుతుందని మన ఆంధ్ర రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్ర ప్రజలు కోరుకునే విధంగా రాహుల్ గాంధీ చెప్పిన చెప్పారు ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇచ్చి.



టీ నర్సాపురం మండలం మక్కినవారిగూడెం గ్రామంలో నకిలీ వరి విత్తనాలు పట్టివేత.ఎటువంటి అనుమతులు లేకుండా విక్రయిస్తున్న వరి విత్తనాల గోడౌన్ పై విజిలెన్స్ అధికారులు దాడిమక్కినవారిగూడెం గ్రామానికి చెందిన మహంకాళి పుల్లారావు అనే వ్యక్తి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిల్వ ఉంచిన వరి విత్తనాలు.

## వర్కింగ్ కాపిటల్ కోసం ఆస్తుల అమ్మకం

విశాఖపట్టణం, జూన్ 12,ప్రజాపాలన ప్రతినిధి: :వాహనం నడవాలంటే ఇంధనం కావాలి..మనిషి బతకాలంటే అన్నం తినాలి.. ఒక కర్మాగారం నిర్వహించాలంటే నిధులు కావాలి. ఈ మూడింటిలో ఏ ఒక్కదానికి కావాల్సింది దొరక్కపోయినా ఆ బండి ఆగిపోతుంది. ఇప్పుడు విశాఖ స్టీల్ ప్లాంట్ పరిస్థితి అదే.. ఒకప్పుడు ఒక వెలుగు వెలిగిన స్టీల్ ప్లాంట్.. రోజురోజుకూ దయనీయ స్థితికి చేరుకుంటోంది. తాను బతకడం కోసం..తన ఆస్తులను తానే అమ్ముకుంటున్న దైన్యస్థితికి చేరుకుంది.. స్టీల్‌ప్లాంట్ ఆస్తులు అమ్మబడును అని నోటిఫికేషన్ కూడా జారీ చేసింది. అందులో పని చేసే ఏ కార్మికుడూ..తల్లిలాంటి స్టీల్‌ప్లాంట్‌కు ఈ పరిస్థితి వస్తుందని ఏనాడు అనుకుని ఉండడు. కానీ కాలం ఎవరి చేతుల్లో ఉండదు కదా..వర్కింగ్ క్యాపిటల్ కోసం విశాఖ స్టీల్ ప్లాంట్ ఆస్తులను అమ్మకానికి పెడుతోంది. కర్మాగారం మనుగడ కోసం నిధులు సమకూర్చుకునే పనిలో పడింది. ఇందుకోసం గతంలో విడుదల చేసిన ప్రకటనలు ఎలాంటి ఫలితాలనివ్వలేదు. అందుకే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకుంటోంది. తెలంగాణ ప్రభుత్వం మూలధన వ్యయం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు ఆమధ్య చెప్పినా..అది ఆచరణ లో కార్యరూపం దాల్చలేదు. దీంతో ప్లాంట్ మరో దారి చూసుకోక తప్పని పరిస్థితి ఏర్పడింది., స్టీల్ ప్లాంట్ బయట నిరర్ధకంగా ఉన్న ఆస్తుల అమ్మకానికి రంగం సిద్ధం చేసుకుంటోంది యాజమాన్యం.విశాఖ నగరంలో స్టీల్ ప్లాంట్ కు ఉన్న 25 ఎకరాల్లోని 588 క్వార్టర్స్, 84 ఇళ్ల విక్రయానికి తాజాగా ప్రకటన జారీ చేసింది. ఇంట్రెస్ట్ ఉన్నవాళ్లు పది రోజుల్లో సంప్రదించాలని స్పష్టం చేసింది. పూర్తి స్థాయి ప్లాంట్ నిర్వహణ కోసం సొంతంగా నిధులు సమకూర్చుకునేందుకే ఈ ప్రక్రియ చేపట్టినట్లు స్టీల్ ప్లాంట్ యాజమాన్యం చెబుతోంది.. మరి సేల్ ప్లాన్ వర్కవుట్ అవుతుందా.. మళ్లీ నాటి వెలుగులు కర్మాగారంలో చూడగలమా..!

## తిరుపతి నుంచి పోటీకి దిగుతున్న సప్తగిరి..?



విజయవాడ, జూన్ 13, ప్రజాపాలన ప్రతినిధి: :ప్రముఖ సినీనటుడు, స్టార్ కమెడియన్ సప్తగిరి కీలక ప్రకటన చేశారు. సినీ ఇండస్ట్రీలో సక్సస్ అయిన సప్తగిరి ఇక రాజకీయాల్లో తన అదృష్టాన్ని పరీక్షించుకోవాలని ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగా త్వరలోనే టీడీపీలో చేరబోతున్నట్లు ప్రకటించారు.. చిత్తూరు లోక్ సభ లేదా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేయడానికి తాను సిద్ధంగా ఉన్నట్లు సప్తగిరి ప్రకటించారు. చిత్తూరు జిల్లాకు చెందిన తాను ఐరాల ప్రభుత్వ ఆసుపత్రిలో జన్మించినట్లు వెల్లడించారు. బంగారుపాళ్యం, పుంగనూరులో తన విద్యాభ్యాసం జరిగిందని గుర్తు చేశారు. తాను నిరుపేద కుటుంబం నుంచి వచ్చి ఈ స్థాయికి చేరుకున్నట్లు వెల్లడించారు. పేదల కష్టాలు తనకు తెలుసునని.. పేదలకు సేవ చేయడానికి ఏ చిన్న అవకాశం వచ్చినా సద్వినియోగం చేసుకుని తన వంతు సేవ చేస్తానని సప్తగిరి ప్రకటించారు. ఇప్పటికే తనను టీడీపీలో చేరాలంటూ ఆఫర్లు వచ్చినట్లు చెప్పుకొచ్చారు. మరో 10,15 రోజుల్లో రాజకీయ ఆరంగేట్రంపై క్లారిటీ ఇస్తానని నటుడు సప్తగిరి వెల్లడించారు.తెలుగుదేశం పార్టీలో చేరిన తర్వాత పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, నారా లోకేశ్‌లు ఏది ఆశిస్తే అది చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు నటుడు సప్తగిరి తెలిపారు. టీడీపీ అధికారంలో రావడానికి తన వంతు కృషి చేస్తానని పార్టీ ఆదేశిస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల ప్రచారంలో కూడా పాల్గొంటానని వెల్లడించారు. టీడీపీ అధినేత చంద్రబాబు డెవలప్‌మెంట్‌ను అందరూ చూశారని.. ప్రస్తుతం చంద్రబాబు అవసరం ఈ రాష్ట్ర ప్రజలకు ఎంతో అవసరం అని చెప్పుకొచ్చారు. నిజాయితీతో సినిమా రంగంలో అవకాశాలను దక్కించుకోగలిగానని... అలాగే రాజకీయాల్లో కూడా మంచి పేరు తెచ్చుకుంటానని చెప్పుకొచ్చారు. సినిమా వల్లే తాను ఈ స్థాయిలో ఉన్నానని అంతేకాదు సినిమాల్లో నటించడం వల్లే రాజకీయంగా అవకాశాలు వచ్చాయి అని నటుడు సప్తగిరి తెలిపారు. రాజకీయాల్లోకి వచ్చినా సినిమాలను వదిలేది లేదని సప్తగిరి తెలిపారు.ఇకపోతే సప్తగిరి కమెడియన్‌గా సినీ ఇండస్ట్రీలో అడుగు పెట్టారు. బొమ్మరిల్లు, పరుగు, కందిరీగ, దరువు, గబ్బర్ సింగ్, జులాయి, ప్రేమ కథా చిత్రమ్, లవర్స్, రాజు గారి గది, ఎక్స్ ప్రెస్ రాజా, క్రాక్, వాల్తేరు వీరయ్య వంటి సినిమాల్లో నటించారు. అలాగే సప్తగిరి ఎక్స్ ప్రెస్, సప్తగిరి ఎల్ఎల్బీ సినిమాల్లో హీరోగానూ నటించి తెలుగు ప్రేక్షకులను మెప్పించిన సంగతి తెలిసిందే.

## నిఖిల్ "స్పై" రిలీజ్ రూమర్స్ పై క్లారిటీ.!




మన టాలీవుడ్ యంగ్ అండ్ ప్రామిసింగ్ హీరో నిఖిల్ సిద్ధార్థ్ ఇపుడు బ్యాక్ టు బ్యాక్ రెండు సాలిడ్ థ్రిల్లర్స్ తో అయితే మంచి హిట్స్ ని అందుకున్న సంగతి తెలిసిందే. మరి ఈ రెండు హిట్స్ తర్వాత మరో ఇంట్రెస్టింగ్ యాక్షన్ కం "స్పై" థ్రిల్లర్ తో తాను రాబోతున్నాడు. మరి పాన్ ఇండియా వైడ్ మంచి బజ్ ని సొంతం చేసుకున్న ఈ చిత్రాన్ని ప్రముఖ ఎడిటర్ టర్న్డ్ గ్యారీ బి హెచ్ దర్శకత్వం వహించగా ఈ చిత్రం నుంచి అయితే ఇపుడు రిలీజ్ కి సంబంధించి కొన్ని రూమర్స్ అయితే వచ్చాయి. ఈ జూన్ 29 నుంచి సినిమా వాయిదా పడొచ్చని టాక్ రాగా దీనిపై ఇప్పుడు అఫీషియల్ క్లారిటీ అయితే వచ్చేసింది. ఈ చిత్రం ఆన్ టైం రిలీజ్ ఉంటుంది అన్నట్టు యూఎస్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ప్రత్యంగిరా సినిమాస్ వారు జూన్ 28 ప్రీమియర్స్ ని అయితే కన్ఫర్మ్ చేశారు. అలాగే యూఎస్ లో భారీ మొత్తంలో ఈ చిత్రం 450కి పైగా లొకేషన్స్ లో అయితే ఈ చిత్రం రిలీజ్ కాబోతున్నట్టుగా కన్ఫర్మ్ చేశారు. దీనితో స్పై రిలీజ్ రూమర్స్ లో ఎలాంటి నిజం లేదని చెప్పొచ్చు.

## పవన్ సినిమాలో స్టార్ హీరో మరదలు





రీఎంట్రీ ఇచ్చిన తర్వాత ఏమాత్రం రెస్ట్ లేకుండా సినిమాల మీద సినిమాలు చేసుకుంటూ వెళ్తున్నాడు మెగా హీరో పవన్ కల్యాణ్. ఇప్పుడు ఒకేసారి అతడు నాలుగు సినిమాల్లో నటిస్తున్నాడు. అందులో యంగ్ అండ్ టాలెంటెడ్ డైరెక్టర్ సుజిత్ తెరకెక్కిస్తోన్న 'ఓజి' ఒకటి. ఒరిజినల్ గ్యాంగ్స్టర్ స్టోరీతో రాబోతున్న ఈ యాక్షన్ ఎంటర్టైనర్ మూవీపై అంచనాలు భారీగా ఏర్పడ్డాయి. ఫుల్ లెంగ్త్ యాక్షన్ జోనర్లో వస్తున్న 'ఓజి' మూవీని పాన్ ఇండియా రేంజ్లో ప్లాన్ చేస్తున్నారు. అందుకే ఈ చిత్రం కోసం పక్క ఇండస్ట్రీలకు చెందిన నటీనటులను తీసుకుంటున్నారు. ఇలా ఇప్పటికే దేశ వ్యాప్తంగా గుర్తింపును తెచ్చుకున్న చాలా మంది యాక్టర్లను ఈ చిత్రంలో భాగం చేశారు. వాళ్లంతా ఇప్పటికే పవన్ కల్యాణ్తో కలిసి షూటింగ్లో సైతం పాల్గొంటూనే ఉన్నారు. క్రేజీ కాంబినేషన్లో రూపొందుతోన్న 'ఓజి' మూవీలో మరో పవర్ఫుల్ లేడీని కూడా భాగం చేశారు. ఆమె ఎవరో కాదు.. కోలీవుడ్లో ఎన్నో చిత్రాల్లో హీరోయిన్గా సపోర్టింగ్ ఆర్టిస్టుగా నటించిన శ్రీయా రెడ్డి. ఈ బ్యూటీనే ఇప్పుడు పవన్ కల్యాణ్ సినిమాలో కీలక పాత్రను చేస్తుంది. ఈ విషయాన్ని చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటిస్తూ.. ఆమెకు సోషల్ మీడియా ద్వారా వెల్కం చెప్పింది. హీరో విశాల్ మరదలు అయిన శ్రీయా రెడ్డి.. విక్రమ్ నటించిన 'సమురాయ్' అనే సినిమాతో నటిగా ప్రయాణం మొదలు పెట్టింది. ఆ తర్వాత తెలుగులో 'అప్పుడప్పుడు' అనే సినిమాలో నటించింది. ఇక విశాల్ నటించిన 'పొగరు' మూవీతో ఆమె రేంజ్ పెరిగిపోయింది. ఆ తర్వాత కూడా తెలుగు తమిళం మలయాళంలో ఎన్నో సినిమాల్లో ఆమె నటించి మెప్పించింది. ఇలా ఇప్పుడు 'సలార్'లోనూ నటిస్తోంది. "ఓజి" మూవీలో సైతం శ్రీయా రెడ్డి ఓ పవర్ఫుల్ నెగెటివ్ రోల్నే చేస్తున్నట్లు అప్పుడే ప్రచారం మొదలైంది. దీంతో ఆమె పాత్రపై అంచనాలు పెరుగుతున్నాయి. ఇక ఈ సినిమాను డీవీవీ దానయ్య నిర్మిస్తున్నారు. ఇందులో ప్రియాంక అరుల్ మోహన్ హీరోయిన్గా చేస్తోంది. థమన్ దీనికి మ్యూజిక్ ఇస్తున్నాడు. ఈ సినిమాను క్రిస్మస్ కానుకగా విడుదల చేసే అవకాశం ఉంది.

## ఆకట్టుకుంటున్న విజయ్ ఆంటోనీ "విక్రమ్ రాథోడ్" ఫస్ట్ లుక్!




కెరీర్ ఆరంభం నుంచే వైవిధ్యభరితమైన పాత్రలు పోషిస్తూ బిజీ ఆర్టిస్ట్ అయ్యారు విజయ్ ఆంటోనీ. విలక్షణ నటనతో అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటూ ముందుకు సాగుతున్న ఆయన, రీసెంట్ గానే బిచ్చగాడు 2 సినిమాతో సూపర్ సక్సెస్ అందుకున్నారు. అదే జోష్ లో ఇప్పుడు మరో డిఫరెంట్ కాన్సెప్ట్ యాక్షన్ ఎంటర్టైనర్ తో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నారు. విజయ్ ఆంటోనీ హీరోగా విక్రమ్ రాథోడ్ సినిమా తెలుగులో రాబోతోంది. అపోలో ప్రొడక్షన్స్, మూవీస్ సంయుక్త సమర్పణలో తెరకెక్కుతున్న ఈ సినిమాకు బాబు యోగేశ్వరన్ దర్శకత్వం వహిస్తున్నారు. రావూరి వెంకటస్వామి, కౌసల్య రాణి నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. మ్యూజిక్ మాస్ట్రో ఇళయరాజా సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్ర ప్రమోషన్స్ లో భాగంగా తాజాగా ఈ సినిమా ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు మేకర్స్. ఈ పోస్టర్ లో ముఖంపై గాయాలతో కనిపిస్తున్నారు విజయ్ ఆంటోనీ. సీరియస్ లుక్ లో ఆయన కనిపిస్తుండటం, ఎవరో పిస్తోల్ తో ఆయన్ను గురిపెట్టడం చూపిస్తూ సినిమా పట్ల ఆసక్తి రేకెత్తించారు. శ్రీ శివ గంగ ఎంటర్ ప్రైజెస్ సంస్థ ఈ చిత్రాన్ని రిలీజ్ చేయబోతోంది. అతి త్వరలో ఈ మూవీ రిలీజ్ డేట్ ప్రకటించనున్నారు మేకర్స్. ఈ చిత్రంలో సురేష్ గోపి, రమ్య నంబీశన్, సోను సూద్, సంగీత ముఖ్య పాత్రలు పోషిస్తుండగా, ఛాయా సింగ్, యోగి బాబు, రాధ రవి, కస్తూరి శంకర్, రోబో శంకర్, మనీష్ కాంత్ ఇతర పాత్రల్లో నటిస్తున్నారు.

## సీతమ్మ నిర్మాత కాబోతుందండోయ్!



'అదిపురుష్' సినిమాతో బాలీవుడ్ భామ కృతిసనన్ సీతమ్మగా పాన్ ఇండియా లో ప్రేక్షకుల్ని మెప్పించబోతుంది. సీత పాత్ర పోషించడం అన్నది ఏ నటి అయినా అదృష్టం..గౌరవంగానే భావిస్తారు. చాలా అరుదుగా మాత్రమే దొరికే పాత్రలివి. రామాయణం కథలో నటించడం అంటే నిజంగా పెట్టి పుట్టి ఉండాలి. ఆ ఛాన్స్ కృతిసనన్ కి దక్కడం నిజంగా లక్కీ గాళ్ అనే అనాలి. ఇప్పటికే సీత ఆహార్యంలో కృతిసనన్ ప్రేక్షకుల్ని మెప్పిస్తుంది. తొలుత సినిమాపై నెగివిటీ స్ప్రెడ్ అయినా రిలీజ్ సమయానికి అదంతా పాజిటివ్ వైబ్ గా మారిపోయింది. ఈ సినిమా రిలీజ్ అవ్వడం..వచ్చే ఏడాదితో కృతిసనన్ ఇండస్ట్రీకి వచ్చి దశాబ్దం పూర్తవ్వడం కూడా విశేషం. ఈ నేపథ్యంలో కృతిసనన్ నిర్మాతగానూ రంగ ప్రవేశం చేస్తుంది. చిత్ర నిర్మాణంలో వివిధ కోణాల పట్ల.. నిర్మాణం పట్ల ఆసక్తి తో నిర్మాతగా మారుతున్నట్లు తెలిపింది. ఇప్పటికే ఓ స్టోరీ కూడా లాక్ చేసిందిట. వచ్చే ఏడాది ఆ చిత్రాన్ని సెట్స్ పైకి తీసుకెళ్లబోతుందిట. అయితే ఇందులో ఆమె నటిస్తుందా? లేక కేవలం నిర్మాతగానే కొనసాగుతుందా? అన్నది సస్పెన్స్. అలాగే ఈ సినిమాకి దర్శకుడు ఎవరు? ఇతర నటీనటుల వంటి వివరాలు వచ్చే ఏడాది వరకూ తెలిసే అవకాశం లేదు. ఇప్పటికే బాలీవుడ్ కంగన రనౌత్.. అనుష్క శర్మ..దియా మీర్జా.. ట్వింకిల్ ఖన్నా..మాధురీ దీక్షిత్.. చిత్రాంగదా సింగ్..తాప్సీ వంటి భామలు నటిస్తూ నిర్మాతలగానూ కొనసాగుతున్నారు. ఇంకా కొంత మంది సీనియర్ భామలు అనధికారికంగా సినిమాల్లో పెట్టుబడులు పెడుతున్నారు. నవతరం నాయికలు సైతం ఓటీటీ కంటెంట్ ని స్వీయ నిర్మాణంలో తెరకెక్కిస్తున్నారు. వీళ్లంతా బాలీవుడ్ లో సక్సెస్ ఫుల్ నిర్మాతలుగా కొనసాగుతున్నారు. వాళ్లని స్ఫూర్తిగా తీసుకుని కృతిసనన్ కూడా నిర్మాతగా మారుతున్నట్లు తెలుస్తుంది. సినిమాల్లో సంపాదించింది ఇక్కడే పెట్టుబడి పెట్టాలి. తనతోటి వారు కూడా అవకాశాలు అందుకోవాలి అన్న సానుకూల దృక్పథం ప్రశంసనీయం.

## 50 మిలియన్ తో సోషల్ మీడియా కింగ్ అల్లు అర్జున్.!



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఇప్పుడు తన మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా సినిమా "పుష్ప 2" తో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. అలాగే దీనితో పాటుగా ఓటిటి లో కూడా ఏదో ప్లాన్ చేస్తున్నారు. ఇక ఇదిలా ఉండగా అల్లు అర్జున్ కి అయితే ఇప్పుడు కాదు ఎప్పుడు నుంచో కూడా ఓ రేంజ్ లో సోషల్ మీడియాలో బన్నీ కి భారీ ఫాలోయింగ్ ఉంది. దాదాపు ఓ దశాబ్ద కాలం కితం నుంచే మిలియన్స్ కొద్దీ ఫాలోవర్స్ ని సొంతం చేసుకున్న బన్నీ ఇప్పుడు అయితే సోషల్ మీడియాలో మరింత ఫాలోయింగ్ ని పెంచుకున్నాడు. మరి లేటెస్ట్ గా అయితే ఏకంగా 50 మిలియన్ ఫాలోవర్స్ ని సొంతం చేసుకొని సౌత్ ఇండియా సినిమా దగ్గర ఏ సెలెబ్రెటీ కి కూడా లేని విధంగా భారీ నెంబర్ ఇప్పుడు బన్నీ సొంతం అయ్యింది. దీనితో సోషల్ మీడియా కింగ్ అల్లు అర్జున్ అనే మాట మరోసారి తాను ప్రూవ్ చేసుకున్నాడని చెప్పాలి.

## 468 కోట్లతో ప్రభాస్ ఊచకోత



యంగ్ రెబెల్ స్టార్ ప్రభాస్.. ఈ పేరుకు పెద్దగా పరిచయం అవసరం లేదు. ఆ రేంజ్లో ఇతగాడు చాలా కాలంగా ఇండియన్ సినిమా పై ప్రభావాన్ని చూపిస్తూ దూసుకుపోతోన్నాడు. ముఖ్యంగా పాన్ ఇండియా స్టార్ గా మారినప్పటి నుంచి భారీ చిత్రాల్లోనే నటిస్తున్నాడు. ఇందులో భాగంగానే ఇప్పుడు ప్రభాస్ 'ఆదిపురుష్' అనే మైథాలజీ మూవీ తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. బాలీవుడ్ స్టార్ డైరెక్టర్ ఓం రౌత్ దర్శకత్వంలో ప్రభాస్ నటించిన చిత్రమే 'ఆదిపురుష్'. టెక్నికల్ వండర్గా రూపొందిన ఈ సినిమా పై ఆరంభంలో పెద్దగా హైప్ ఏర్పడలేదు. కానీ దీని నుంచి వచ్చిన టీజర్ ట్రైలర్ లు అంచనాల ను భారీ గా పెంచాయి. ఫలితంగా ఈ మూవీకి వరల్డ్ వైడ్ గా డిమాండ్ ఏర్పడింది. దీంతో ఈ చిత్రం భారీ స్థాయి లో బిజినెస్ ను కూడా జరుపుకుంది. క్రేజీ కాంబినేషన్ లో రూపొందిన 'ఆదిపురుష్' మూవీకి సంబంధించిన ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల్లోని అన్ని ఏరియాల హక్కుల కు భారీ పోటీ నెలకొంది. ఫలితంగా ఇది తెలుగు రాష్ట్రాల్లో రూ. 120 కోట్లు మేర థియేట్రికల్ బిజినెస్ ను చేసుకుంది. తద్వారా ప్రభాస్ కెరీర్ లోనే అత్యధిక బిజినెస్ చేసిన చిత్రాల్లో మూడో స్థానానికి చేరింది. దీనికంటే ముందు బాహుబలి 2 రూ. 122 కోట్లతో ఫస్ట్ ప్లేస్ లో ఉంది. 'ఆదిపురుష్' మాత్రమే కాదు.. ప్రభాస్ నటించిన గత నాలుగు చిత్రాలు కూడా ఆంధ్రా తెలంగాణలో రూ. 100 కోట్లు కంటే ఎక్కువ బిజినెస్ను జరుపుకున్నారు. ఆ వివరాలను చూస్తే.. బాహుబలి 2 మూవీకి రూ. 122 కోట్లు బిజినెస్ జరగ్గా.. సాహోకు రూ. 121.60 రాధే శ్యామ్కు రూ. 105.20 కోట్లు ఆదిపురుష్ చిత్రాని కి రూ. 120 కోట్లు మేర వ్యాపారం జరిగింది. ఇలా ప్రభాస్ నటించిన గత నాలుగు చిత్రాల కు కలిపి ఏపీ తెలంగాణలోనే ఏకంగా రూ. 468.80 కోట్లు మేర ప్రీ రిలీజ్ బిజినెస్ జరిగింది. తద్వారా తెలుగు రాష్ట్రాల్లో ఇంత భారీ మొత్తంలో బిజినెస్ చేసిన ఏకైక హీరో గా ప్రభాస్ సంచలన రికార్డును నమోదు చేసుకున్నాడు. దీంతో ఈ పాన్ ఇండియా స్టార్ హీరో టాలీవుడ్లో సరికొత్త చరిత్ర ను సృష్టించినట్లు అయింది.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com